
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
కరీంనగర్
బుధవారం ○ 9-8-2017


తనిఖీలు చేస్తున్న అధికారులు

- గడువు ముగిసిన, డాక్టర్స్ శాంపిల్ ఔషధాల పట్టివేత 6లో
- పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదు: సీపీ హెచ్చరిక

-కరీంనగర్‌క్రైం

మెడికల్ షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ దాడులు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీలు.. ఇప్పుడు అది 80 టీఎంసీలకు పడిపోయింది.. ప్రస్తుతం ఆ మాత్రం నీరు కూడాలేని పరిస్థితి.. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదు.. ఈ పరిస్థితిని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రివర్స్ పంపింగ్ విధానం ద్వారా నీటిని ఎస్సారెస్పీకి తరలించేందుకు ప్రణాళికలు రూపొందించింది.. కాళేశ్వరం నుంచి అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు, అక్కడి నుంచి వరద కాలువ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించనుంది.. ఈ విధానంతో 60 టీఎంసీల నీటిని ఎస్సారెస్పీలో నిలువ చేయనుంది.. దీంతో ఆయకట్టు మొత్తానికి సాగునీరందించవచ్చు.. ఈ పనులు పూర్తయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మేలు జరుగుతుంది..


8లో

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్



ఎత్తిపోతలతో ఎస్సారెస్పీకి పునరుజ్జీవం

- రివర్స్ పంపింగ్ ద్వారా ఎగువకు 'కాళేశ్వరం' నీరు
- కీలకంగా మారనున్న వరదకాలువ
- రేపు పనులకు శంకుస్థాపన, పోచంపాడ్‌లో సభ


వరదకాలువ 102 కి.మీ వద్ద ఉన్న హెడ్‌రెగ్యులేటర్

రైతులు సంఘటితంగా ఉండాలి



- ఇసుక, గ్రానైట్ క్వారీలపై కార్యాచరణ
- టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

-సుభాష్‌నగర్ 6లో

దీక్ష భగ్నం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే

కేటీఆర్ కనుసైగలతోనే పోలీసుల అరాచకాలు

ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

-కరీంనగర్ అర్బన్ 6లో

పొన్నం దీక్ష భగ్నం...

- పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలింపు
- దీక్ష భగ్నానికి వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా ఆందోళనలు
- ఆసుపత్రిలో జేఏసీ చైర్మన్ కోదండరాం, ఎమ్మెల్యే సంపత్‌ల పరామర్శ

ఉదయం 3.30: ఆమరణ దీక్ష శిబిరం.. అక్కడికి ఒక్కసారిగా పోలీసులు వచ్చారు.. పొన్నం ప్రభాకర్ ఆరోగ్యం క్షీణిస్తున్నదని, వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలిస్తామని తెలిపారు.. దీంతో అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోలీసులను అడ్డుకుని వాగ్వాదానికి దిగారు..

4.40: దీక్ష శిబిరం వెనుక వైపు నుంచి మరికొందరు పోలీసులు వచ్చారు... సిద్ధంగా ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలోకి పొన్నం ప్రభాకర్‌ను ఎక్కించారు.. అక్కడి నుంచి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. వైద్యం అందించేందుకు ప్రయత్నించగా ఆయన నిరాకరించారు..

10.00: టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర నేతల సూచన మేరకు పొన్నం ప్రభాకర్ చికిత్సకు అంగీకరించారు.. దీంతో వైద్యులు ఆయనకు సెలైన్ పెట్టారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్





8లో

సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, పొన్నంను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

అంతర్జాతీయ స్థాయికి

సీఎస్‌కేఐ క్రీడాకారులు

● ఒలింపిక్స్ లక్ష్యంగా అకాడమీ ఏర్పాటు
● సీఎస్‌కేఐ ఇండియా చీఫ్ ఈ శ్రీనివాస్

ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా (సీఎస్‌కెఐ) క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ అనేక పతకాలు సాధిస్తున్నారని సీఎస్‌కేఐ ఇండియా చీఫ్, అంతర్జాతీయ కరాటే కోచ్ ఈ శ్రీనివాస్ అన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా జిల్లాకు సీఎస్‌కెఐ అకాడమిని తెచ్చామని ఈ అకాడమిలో 36 మంది క్రీడాకారులకు ప్రత్యేకంగా ఒలంపిక్స్ స్థాయి శిక్షణను ఇస్తున్నామని, మహిళల ఆత్మ రక్షణ క్రీడగా కరాటే ప్రశంసలు అందుకుంటుందని ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.



ఆంధ్రజ్యోతి: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

శ్రీనివాస్: జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ మంచి ప్రతిభను చాటుతున్నారు. జిల్లాలో 45 సంవత్సరాలుగా అనేక మంది కరాటే మాస్టర్లు శిక్షణ అందిస్తున్నారు. జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ నేషనల్ అకాడమీ నుంచి ఈ అంజనా, కె రాజా, ఎస్ శృతి, జి శ్వేత, ఎండి ఉమర్, సిహెచ్ సతీష్ అంతర్జాతీయ స్థాయిల్లో పాల్గొంటూ అనేక పతకాలను సాధించారు.

ఆంధ్రజ్యోతి: కరాటే శిక్షణతో ఎలాంటి లాభాలు ఉన్నాయి?

శ్రీనివాస్: కరాటేను 5 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు కూడా నేర్చుకోవచ్చు. కరాటే శిక్షణతో మానసికంగా, ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండొచ్చు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి ఒత్తిడినైనా ఎదుర్కొనే ధైర్యం సాహసం ఈ కరాటేతో లభిస్తాయి. ప్రత్యేకంగా బాలికలు, మహిళలకు ఆకాతాయిల నుంచి తమను తాము రక్షిచుకునే క్రీడగా కరాటే ఉపయోగపడుతుంది.

ఆంధ్రజ్యోతి:సీఎస్‌కేఐ జాతీయ అకాడమీ ఉద్దేశ్యం ఏమిటి?

శ్రీనివాస్: 2020, 2024 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని క్రీడాకారులను ఒలంపిక్స్‌కు ఎంపిక చేసే ఉద్దేశ్యంతో సీఎస్‌కెఐ అకాడమీని జిల్లాకు తీసుకు వచ్చాము. సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా, అంతర్జాతీయ స్థాయి కోచ్‌గా ఎంపిక చేసిన 36 మంది క్రీడాకారులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శిక్షణ అందిస్తున్నాం. సీఎస్‌కేఐ అకాడమీ నుంచి క్రీడాకారులు 15 దేశాల్లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

శ్రీనివాస్: నేను చిన్నతనం నుంచి కరాటే క్రీడాకారుడిగా ఎదిగాను. అనేక జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్నాను. కరాటేపై మక్కువతో కరాటే మాస్టర్‌గా కొనసాగుతున్నాను. 17 సంవత్సరాలుగా కాంటినెంటల్ బుడోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా మార్షల్ ఆర్ట్స్ అకాడమిని స్థాపించి వందల మంది కరాటే క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నాను. ఇప్పటి వరకు 67 మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాను. ప్రస్తుతం సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా కొనసాగుతున్నాను.

ఖేల్

అథ్లెటిక్స్‌కు... మహర్దశ


సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్

● అంబేద్కర్ స్టేడియంలో రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్
● ఖేలో ఇండియా పథకం కింద మంజూరు
● అంబేద్కర్ స్టేడియంలో ఏడాదిలోగా నిర్మాణం


కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్‌కు మహర్దశ పట్టనుంది. జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు తమ సత్తాను చాటునున్నారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ కృషి ఫలితంగా జిల్లాకు సింథటిక్ ట్రాక్ మంజూరయ్యింది. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే సింథటిక్ ట్రాక్‌ను కేంద్రప్రభుత్వం ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఖేలో ఇండియా స్కీం కింద కరీంనగర్‌కు మంజూరు చేసింది. ఇక జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కూడా అంబేద్కర్ స్టేడియం వేదిక కానుంది. దీంతో జిల్లా క్రీడాధికారులు, క్రీడాకారులు తమ హర్షాన్ని ప్రకటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ గచ్చిబౌళి తర్వాత కరీంనగర్ సింథటిక్ ట్రాక్ కలిగిన జిల్లా రెండో స్థానంలో నిలువనుంది.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మించనుండడంతో జిల్లా క్రీడాకారులతో పాటు, ప్రాంతీయ క్రీడా పాఠశాల్లో శిక్షణ పొందుతున్న దాదాపు 250 మంది క్రీడాకారులు ఈ ట్రాక్‌తో ప్రయోజనం పొందనున్నారు. జిల్లాలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుతో అనేక మంది క్రీడాకారులు ఇక నుంచి అంతర్జాతీయ స్థాయి శిక్షణను పొందే అవకాశం ఉంది. ఈ ట్రాక్‌పై శిక్షణ పొందే క్రీడాకారులకు కీళ్ల నొప్పులు, మడిమనొప్పులు, జాయింట్ నొప్పులు రావు. దీంతో క్రీడాకారులు అనేక నైపుణ్యాల్లో శిక్షణ పొందే అవకాశం ఉంది. జిల్లాలోని అనేక మంది క్రీడాధికారులు, క్రీడాకారులు సింథటిక్ ట్రాక్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని నిధులు వెచ్చిస్తాం

● ఎంపీ బి వినోద్ కుమార్



జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 7 కోట్ల రూపాయల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మిస్తున్నాం. హైదరాబాద్ గచ్చిబౌలి తర్వాత కరీంనగర్‌లోనే ఈ సింథటిక్ ట్రాక్‌ను నిర్మించడం ఆనందంగా ఉంది. ఈ ట్రాక్‌తో జిల్లా క్రీడాకా రులు అథ్లెటిక్స్‌లో పోటీలకు ఎంపి కయ్యే అవకాశం ఉంది. జిల్లాలో క్రీడల అభివృద్ధి మరిన్ని నిధులను తెప్పిం చేందుకు కృషి చేస్తాం.

క్రీడాకారులకు గొప్ప అవకాశం

● నందెల్లి మహిపాల్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి



జిల్లాలో ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఏడు కోట్ల రూపాయలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ని ర్మించడం హర్షించదగ్గ విషయం. ఈ ట్రాక్ నిర్మాణంతో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటేందుకు అవకాశం వచ్చింది. గచ్చిబౌలి తర్వాత సింథటిక్ ట్రాక్‌ను జిల్లా కేంద్రానికి మంజూరు చేయించడం అభినందనీయం. ఇది క్రీడాకారులకు గొప్ప అవకాశం. కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్‌నే అనేక మంది క్రీడాకారుల కళ.

నూతన క్రీడాకారులకు సువర్ణావకాశం..

● సర్దార్ బిషన్‌సింగ్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు



కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్ నిర్మాణం నూతన క్రీడాకారులకు సువర్ణ అవకాశం. ఈ ట్రాక్‌పై అత్యుత్తమ శిక్షణను పొంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగవచ్చు. మాకు సరైన ట్రాక్, శిక్షణ లేకపోవడంతో జాతీయ క్రీడాకారులు గానే మిగిలిపోయాం. ఈ సింథటిక్ ట్రాక్‌తో జిల్లా క్రీడారంగం పేరు జాతీయ స్థాయిలో నిలవనుంది.

జిల్లా క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికెదగాలి...

● జి స్వర్ణ, ఎస్‌ఐ జాతీయ క్రీడాకారిణి



కరీంనగర్‌కు సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌ను మంజూరు చేయించిన ఎంపీ వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు. ఈ ట్రాక్‌పై జిల్లా క్రీడాకారులు సాధన చేసి ఒలింపిక్ స్థాయికి ఎదగాలి. జిల్లా క్రీడా పతకాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎగుర వేయాలి. అథ్లెటిక్స్‌లో ఉత్తమ శిక్షణనందించేందుకు కోచ్‌లను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం
సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి



లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

3 ఆర్స్‌కే కాదు...ఆటలకూ సమయమివ్వాలి

● ఎస్ రమేశ్, పీఈటీ జిల్లా పెటా సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను చదవడం, రాయడం, అవగాహన కల్పించడం అనే మూడు అంశాల్లో పూర్తి స్థాయిలో తీర్చిదిద్దడం కోసం చివరి 3 పీరియడ్‌లను 3 ఆర్స్‌కు కేటాయించారు. మొత్తం 60 పని దినాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు టైంటేబుల్‌ను సిద్దం చేశారు. దీంతో ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలకు, క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఈ 3 ఆర్స్‌తో ఈ సంవత్సరం ఇక ఆటలకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు 3 ఆర్స్‌తోపాటు ఆటలూ ముఖ్యమే. అందుకు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించాలి. ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడ పరికరాలను కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులను నేరుగా పాఠశాలలకు పంపించాలి.జిల్లాలోని అనేకఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులనుప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలను మండల, జోన్, జిల్లా స్థాయిల్లో నిర్వహించాలి.ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించాలి.


ఉద్యోగి వాయిస్

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి పి. రాజీవ్

కొత్తపల్లి: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రోత్సహిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి రాజీవ్ అన్నారు. మంగళవారం మండలంలోని పద్మనగర్ గ్రామంలోని మానేరు పాఠశాలలో జిల్లా స్థాయి ఒరియేంటేషన్ కార్యక్రమంలో భాగంగా, 25వ జాతీయ స్థాయి బాలల సైన్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, ప్రభుత్వం జిల్లా పరిషత్, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 120మంది గైడ్ టీచర్లకు ప్రాజెక్టులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగుల సౌలభ్యం కోసం ప్రత్యేకదృష్టితో సుస్థిర అబివృద్ధి దిశగా శాస్త్ర సాంకేతిక , ఆవిష్కరణలు ప్రధానాంశముగా 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2017ను జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించుచున్నదని తెలిపారు.

ఇందులో సహజ వనరుల నిర్వహాణ, ఆహారం, వ్యవసాయం, శక్తి వనరులు, ఆరోగ్యం, పరిశుభ్రత పరిస్థితులు, పోషణ, జీవన శైలులు, జీవనోపాధులు, విపత్తు యాజమాన్యం, సంప్రదాయక విజ్ఞాన వ్యవస్థలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశాల నుంచి ప్రాజెక్టులను విద్యార్థులతో నిర్వహించి అట్టి అంశాలను అక్టోబర్ 2017లో జరిగే జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిఎస్‌సి కో ఆర్డినేటర్‌లు సాన సురేందర్, అకాడమక్ కో ఆర్డినేటర్‌లు రత్నాకర్ రావు, ప్రజ్ఞాభారతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ సాన సురేందర్

రేపు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

● 17 నుంచి మిజిల్స్ రుబెల్లా టీకా

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేశం

సుభాష్‌నగర్: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10న నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేశం తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఈ మాత్రలు అందజేస్తారని తెలిపారు. 1 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో 6-19 వయస్సు గల పిల్లలకు పాఠశాలల్లో మాత్రలను అందజేస్తారని పేర్కొన్నారు. పాఠశాలలకు వెళ్లని పిల్లలకు కూడా ఈ మాత్రను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తారని తెలిపారు.

దీనిపై ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలతోపాటు అంగన్‌వాడీ కార్యకర్త, ఉపా. ద్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, విద్యా శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 17 నుంచి 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సుజాత, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ జువేరియా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ అతుల్, డాక్టర్ అమిత్ అన్షు, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

న్యాయం చేయాలంటూ మృతదేహంతో బైఠాయింపు

తిమ్మాపూర్: తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఓ లారీ డ్రైవర్ కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహంతో బైఠాయించారు. మండలంలోని అల్గునూర్ శివారులోని శరబ లారీ ట్రాన్స్‌పోర్టులో మూడు సంవత్సరాల నుంచి అసన్ మహమ్మద్ (45) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గడిచిన శుక్రవారం గ్రానైట్ లోడ్‌తో వెళ్లి కాకినాడ పోర్టు వద్ద అన్‌లోడ్ చేసి తిరిగి వస్తుండగా ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో లోడ్‌తో వెళ్తున్న ఇదే ట్రాన్స్‌పోర్టుకు సంబంధించిన లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో అసన్ మహమ్మద్‌కు తీవ్రమైన గాయాలై సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోస్టుమార్టం అయిన శవంతో అల్గునూర్‌లోని శరబ లారీ ట్రాన్స్‌పోర్టుకు చేరుకొని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కార్యాలయం ఎదుట లారీ డ్రైవర్ భార్య పిల్లలతో కలిసి బంధువులు బైఠాయించారు. ఎల్ఎండీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గొడవలు కాకుండా చూశారు. చివరకు యజమాన్యం మృతుల కుటుంబానికి తగిన నష్ట పరిహారం ఇవ్వడానికి ఒప్పుకోగా శవాన్ని అక్కడి నుంచి తీసుకొనిపోయారు. అసన్ మహమ్మద్‌కు భార్య షమియ్‌సుల్తాన్, కుమారులు అజరుద్దీన్, అస్రఫ్, కూతురు ఆఫ్రిన్ ఉన్నారు.


ట్రాన్స్‌పోర్టు కార్యాలయం ఎదుట శవంతో కుటుంబ సభ్యులు, బంధువులు, ఇన్‌సెట్లో మృతుడు సన్ మహమ్మద్(ఫైల్)

అంగన్‌వాడీ సెంటర్‌లో చెలరేగిన మంటలు

● తృటిలో తప్పిన ప్రమాదం

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో మంగళవారం వంటలు చేయడానికి ఉపయోగించే సిలిండర్ గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. హెచ్‌పీ గ్యాస్ కనెక్షన్ కలిగిన ఈ సిలిండర్లను సంబంధిత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహాకులు ఎప్పటికప్పుడు పరిశీలించకపోవడం, వంటల నిర్వాహకురాలికి అవగాహనలేక గ్యాస్ లీకయినట్లు తెలుస్తుంది. ఉదయం 9 గంటలకే ఈ సంఘటన జరగడంతో చిన్నారులు ఎవరూ అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకోలేదు. అయితే వంటల నిర్వాహకురాలు, అంగన్‌వాడి టీచర్ మాత్రమే అంగన్‌వాడి సెంటర్‌లో ఉన్నారు. కాగా చిన్నారులు కూర్చుండే గదిలోనే సిలిండర్, స్టవ్ ఉన్నాయి. చిన్నారులు ఇదే గదిలో విద్యాభ్యాసం చేస్తుంటారు. సిలిండర్ నుంచి గ్యాస్ లీకై మంటలు చెలరేగిన సమయంలో చిన్నారులు ఉండి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే మంటలు చెలరేగి సిలిండర్ పేలక ముందే విషయాన్ని భారత్‌గ్యాస్ సబ్ ఏజెన్సీకి స్థానికులు కాల్‌చేసి సమాచారం అందించారు. భారత్ గ్యాస్ వర్కర్ రాము సంఘటన స్థలానికి చేరుకొని కర్ర సాయంతో సిలిండర్ రెగ్యులేటర్‌ను ఆఫ్‌చేసి మంటలను అదుపు చేశాడు. దీంతో అంగన్‌వాడి వర్కర్స్, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే సిలిండర్ లీకై మంటలు చెలరేగిన విషయాన్ని తెలుసుకున్న గంగాధర ఐసీడీఎస్ సీడీపీవో కస్తూరి, ఎస్సై స్వరూప్ రాజ్ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.


మంటలను అదుపు చేస్తున్న భారత్ గ్యాస్ వర్కర్ రాము

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

సెక్యూరిటీ జాబ్స్

గ్రానైట్ క్వారీల, షోరూమ్స్, స్కూల్స్‌ల యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. జీ॥ 7,500 - 10,000 రూమ్ + భోజనం సంప్ర : అక్షయ సెక్యూరిటీ, కరీంనగర్. సెల్ : 7207676755

AJK-391189

సెక్యూరిటి జాబ్స్

సెక్యూరిటి గార్డులుగా కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల గ్రరెపల్లిలకు కావలెను. జీ॥ 5000-8000 రూం+భోజనం ఫ్రీ.యునిఫాంతో రండి ఫ్రీగా జాబ్‌లో చేరండి. సంప్ర: సాయిరాం సెక్యూరిటి, బోయివాడ.KNR సెల్: 9949443998, 9440337240

AJK-391183

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600

AJH-278

LOANS

● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595.

AJH-277

CHANGE OF NAME

★ I, **VIRIYALA KAMESWARI** D/o. Viriyala Suryanarayana Murty (Before Marriage) R/o. H.No. 7-2-394, Mankammathota, Karimnagar. Have changed my name as " **VELUVARTHI KALPANA KAMESWARI**" W/o. VELUVARTHI RAJESWARA RAO" (After Marriage)

AJK-4576

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్



నగరపాలక సంస్థ కార్యాలయం, కరీంనగర్, జిల్లా : కరీంనగర్

ప్రాథమిక ప్రకటన

నెం. సి1/1101/2015-17 తేది : 08-08-2017

విషయము : కరీంనగర్ నగరపాలక సంస్థ - పారిశుద్ధ్య విభాగము - నగరపాలక సంస్థను బహిరంగ మల విసర్జన రహిత నగరపాలక సంస్థగా ప్రకటించుట - అభ్యంతరములు, సలహాలు స్వీకరించుట గురించి.

\---

పై విషయము గురించి సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా కరీంనగర్ నగరపాలక సంస్థను బహిరంగ మల విసర్జన రహిత నగరపాలక సంస్థగా ప్రకటించుటకు కరీంనగర్ నగరపాలక సంస్థ నందు మరుగుదొడ్లు లేని 387 గృహములకు **'స్వచ్ఛ భారత్ స్వచ్ఛ తెలంగాణ'** కార్యక్రమమునందు 387 మరుగుదొడ్లు నిర్మించడమైనది. ప్రస్తుతము ఎవరు కూడా బహిరంగ మల విసర్జన చేయడంలేదు. మరియు పట్టణమునందున్న పబ్లిక్ టాయిలెట్ల సంఖ్య 12 వాణిజ్య ప్రాంతాలకు మరియు ఇతర అవసరాల కొరకు పట్టణమునకు వచ్చే ప్రజల కొరకు వినియోగించబడుతున్నాయి.

అదేవిదముగా ప్రభుత్వ కార్యాలయముల యందు సిబ్బందికి సరిపడ మరియు పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు సరిపడ సంఖ్యలో మరుగుదొడ్లు కలవు. ఇట్టి విషయములో ప్రభుత్వ అధికారులు / ప్రధానోపాధ్యాయులు / ప్రిన్సిపల్ గార్ల దృవీకరణ పత్రములు పొందడమైనది మరియు 50 డివిజన్‌ల కార్పొరేటర్ల నుండి తమ తమ డివిజన్లకు సంబంధించి ప్రతి ఒక్క ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల సదుపాయము కలదని, ఎవరు బహిరంగ మల విసర్జన చేయడం లేదు అని దృవీకరణ పత్రములు పొందడం జరిగింది. అలాగే స్థలము ఉన్న ప్రతి ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుమని సమాచారము అన్ని డివిజన్ మహిళ సమాఖ్యల యందు చర్చించి తీర్మాణమును పొందడమైనది. వీటితో పాటు డివిజన్‌ల వారిగా సమాచారామును ఓడియప్ డివిజన్ కమిటీ వారి ముందు కూడా ఉంచి బహిరంగ మలవిసర్జన రహిత డివిజన్‌లుగా తీర్మాణమును పొందడమైనది.

పై తీర్మాణాలను అనుసరించి కరీంనగర్ నగరపాలక సంస్థను ప్రాథమికంగా బహిరంగ మల విసర్జన రహిత పట్టణముగా ప్రకటించనైనది.

కావున ఇట్టి విషయమునందు అభ్యంతరాలు గాని సలహాలు గాని ఉన్నచో ఈ ప్రకటన ప్రచురించిన 15 రోజులలోగా అనగా తేది : 23-08-2017 లోపు వ్రాత పూర్వకముగా కమీషనర్ నగరపాలక సంస్థ కార్యాలయమునకు అందించవలెను. అందిన సలహాలు సూచనలు, అభ్యంతరాలు పరిశీలించిన పిదప నగరపాలక సంస్థను బహిరంగ మల విసర్జన రహిత పట్టణముగా ప్రకటించబడును.

సం/- కమీషనర్
నగరపాలక సంస్థ-కరీంనగర్

'ఐకమత్యం పెంపొందించడానికే అమన్ ర్యాలీ'

సుభాష్‌నగర్: దేశంలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి 13న అమన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని జమైత్ ఉలామా అధ్యక్షుడు ముఫ్తి మహ్మద్ యునుసుల్ ఖాస్మీ తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. నగరంలోని అస్లామి చౌరస్తా నుంచి గీతాభవన్ వరకు నిర్వహించే ఈ ర్యాలీలో కుల, మతాల కతీతంగా అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు మహ్మద్ గయాస్ మోహియొద్దీన్, ప్రధాన కార్యదర్శి ముఫ్తిమహ్మద్ సాదిక్ హుస్సేన్ ఖాస్మి, నగర అధ్యక్షుడు మౌలానా ఉమర్ ఫరూక్, కోశాధికారి హఫీజ్ ఉన్నారు.

హిందువుల మనోభావాలకు భంగం కలుగరాదు

కరీంనగర్ కల్చరల్: హిందువుల మనోభావాలకు భంగం కలుగరాదని ఆలయాల ప్రతిష్ఠ, పవిత్రత కోసం పాలకమండళ్లు కృషి చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం పాతబజార్ గౌరీశంకర దేవాలయం(శివాలయం)లో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాతబజార్ శివాలయానికి గొప్ప చరిత్ర ఉందని, ఉత్తర తెలంగాణలోనే పురాతన ఆలయాల్లో ఇది ఒకటని అన్నారు. ఆ చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని కొనసాగించే దశలో భక్తిని ప్రేరేపించే విధంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రభుత్వం 10 ఆలయాలకు పాలకమండళ్లను నియమించిందని, సాయిబాబా, అయ్యప్ప ఆలయాలకు త్వరలో నూతన కమిటీలు రాబోతున్నాయని అన్నారు. రాబోయే కాలంలో 12 ఆలయాల పాలక మండళ్ల నేతృత్వంలో తిరుమలలో మాదిరిగా అంగరంగవైభవంగా బ్రహ్మోత్సవాలు, శోభాయాత్ర నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి ప్రభుత్వం కూడా సహకరిస్తుందని అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే శివాలయంలో పూజలు జరిపారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నూగూరి నవీన్‌కుమార్ నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈవో పీచెర కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, ఏవీ రమణ, నాయకులు నేతికుంట యాదయ్య, చల్లా హరిశంకర్, కన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న వీన్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే

● **పాలక మండలి సభ్యులు**

వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్‌గా ప్రొద్దుటూరి శ్రీనివాస్, సభ్యులుగా సాయిరి రమణ, శ్రీరాముల వెంకటకుమారస్వామి, ఎరేకర్ మధు, రాచమల్ల భద్రయ్య, గంభీర్రావుపేట్ కనకయ్య, సుక్కల ప్రభావతిలతో పాలకమండలిని ఏర్పాటు చేశారు.

బాలల హక్కుల ప్రజా వేదిక సమావేశం

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ ఉమ్మడి జిల్లా బాలల హక్కుల ప్రజా వేదిక సమావేశం మంగళవారం కరీంనగర్‌లో జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ వేదిక నూతన కమిటీలను, సంఘాన్ని బలోపేతం చేసేందుకు బాలల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీ బచావో-బేటీ పడావో పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్ధిపేట జిల్లాల ఇన్‌చార్జిలు తిరుపతిరెడ్డి, కనకరాజు, ప్రభాకర్, ఎండీ ఖలీద్, విజయ, లక్ష్మిరాజం, గోపాల్, ప్రభాకర్, అంజయ్య, రమేశ్‌డ పాల్గొన్నారు.

పద్మనాయక కళ్యాణ మండపంలో వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం



వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న కాసుగంటి లక్ష్మన్‌కుమార్

కరీంనగర్ అర్బన్: పద్మనాయక వెల్మ సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను అధ్యక్షుడు కాసుగంటి లక్ష్మన్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం బల్మూరి సుగుణాకర్‌రావు 5 లక్షల రూపాయల విరాళం ఇచ్చారు. 4 వేల లీటర్ల వాటర్ ట్యాంక్‌తో మూడు కళ్యాణ మండపాలు, బాలికల వసతి గృహానికి నిరాటకంగా నీరు సరఫరా చేయవచ్చని ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రవీణ్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జువ్వాడి మన్‌మోహన్‌రావు, సంయుక్త కార్యదర్శి మేచినేని దేవేందర్‌రావు, కోశాధికారి బుద్దినేనిన గోపాల్‌రావు, కార్యవర్గ సభ్యులు రామగిరి శ్రీనివాసరావు, అయిల్నేని సుధాకర్‌రావు, నిమ్మనేని భీంరావు, బోయినిపల్లి నర్సింగరావు, జువ్వాడి అమరేందర్‌రావు, ఆలూరి ఆనందరావు, సుంకిశెల ప్రభాకర్‌రావు, శ్రీనివాసరావు, భూంపెల్లి యాదగిరిరావు, బోయినపల్లి గీత, పాల్గొన్నారు.

కరాటే పోటీలకు సీఎస్‌కేఐ క్రీడాకారులు



జాతీయ పోటీలకు ఎంపికైన సీఎస్‌కేఐ క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలోని తలకటోర స్టేడియంలో 11, 12, 13 తేదీల్లో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(కాయ్) ఆధ్వర్యంలో జరిగే ఓపెన్ కరాటే ఇండిపెండెంట్ కప్‌కు జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా అకాడమీ క్రీడాకారులు 9 మంది ఎంపికయ్యారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 2 వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, జిల్లా క్రీడాకారులు కటా, కుమిటీ అంశాల్లో పోటీ పడుతున్నారని సీఎస్‌కేఐ ఇండియా చీఫ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ జట్టుకు జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి ఇ అంజన కోచ్‌గా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ పోటీల్లో అండర్-21 వయస్సు విభాగంలో కె రాజా(-65కిలో), ఎస్ శృతి(-50 కిలో), జి శ్వేత(-60 కిలో), అండర్-17 విభాగంలో ఎండీ ఉమర్(-40 కిలో), సీహెచ్ సతీష్(-55 కిలో), అండర్-14 విభాగంలో బి నిఖిలేశ్(-40 కిలో), జి రాహుల్(-35 కిలో), అండర్-12 వయస్సు విభాగంలో ఆర్ ఓంకార్(-30 కిలో), కె పావని(-30 కిలో) పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

కరీంనగర్ కల్చరల్: స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో మంగళవారం కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అధ్యాపకులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యూఏసీ చైర్‌పర్సన్ డాక్టర్ హర్‌జ్యోత్‌కౌర్ మాట్లాడుతూ పీటీఏలో తల్లిదండ్రులందరూ భాగస్వాములై కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీటీఏ కన్వీనర్‌టి కరుణాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వడ్లూరి శ్రీనివాస్, శంకరయ్య, రాజయ్య, రవీందర్‌రావు, రాజేశ్, అవేజ్, సత్యప్రకాశ్, భిక్షపతి, నరేందర్, రవీందర్, యాకుబ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జహీర్ అహ్మద్

సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

● కౌండిన్య సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్

సుభాష్‌నగర్: సర్వాయి పాపన్న కౌండిన్య గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సర్వాయి పాపన్న జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని కౌండిన్య సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణగాని సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. సర్వాయి పాపన్న 18 ఆగస్టు 1650లో కల్లు గీత కుటుంబంలో జన్మించాడని తెలిపారు. ఆనాటి రాజులు, నేటి రాజకీయ నాయకుల లాగా సంపద కూడ బెట్టుకోలేదన్నారు. తనకు, తన కుటుంబానికి సెంటు భూమి కూడా మిగిల్చికోకుండా పీడితులందరినీ విముక్తి చేసేందుకు దళిత, బహుజన, ఆదివాసీ, ముస్లిమ్‌లందరినీ ఏకం చేసి మొఘల్ సామ్రాజ్యాన్ని ఓడించేందుకు చివరి దాక కత్తి బట్టి యుద్ధం చేశాడని తెలిపారు. ఆయన జయంతి ఉత్సవాలను ఈ నెల 12న మెట్‌పల్లి, 14న రామగుండంలోని పాపన్న గడ్డ, 16న వేములవాడ, 17న కరీంనగర్‌లో మానేరు బ్రిడ్జిపై, 17న సైదాపూర్ మండలంలోని పెర్కపల్లిలో, 18న భువనగిరిఖిల నుంచి ఖిలాషాపురం సర్వాయి పాపన్నన కోట వరకు ర్యాలీలు నిర్వహించి వేడుకలు ముగిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కోడూరి పర్శరాం, వీరగోని పెంటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం సత్తయ్య, పల్లె కార్తీక్, నర్సాగౌడ్, రాజేశం,బీసీ సంఘం నాయకులు ఊదారపు మారుతి, బిజిగిరి నవీన్‌కుమార్, కడారి అయిలయ్య పాల్గొన్నారు.

ఆర్ఎస్ఐ మురళి బృందాన్ని అభినందించిన సీపీ



జాతీయ పోటీలకు ఎంపికైన సీఎస్‌కేఐ క్రీడాకారులు

కరీంనగర్ క్రైం: వికారాబాద్‌లోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో రెండు నెలలపాటు జరిగిన డిఫెన్సివ్ పోలీసు టాక్టికల్ ట్రైనింగ్‌లో సిటీ పోలీసు శిక్షణ కేంద్రం(సీపీటీసీ)కి చెందిన ఆర్ఎస్ఐ తోట మురళి రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించినందుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి మంగళవారం అభినందించారు. ఆయుధాలు లేకుండా శత్రువును అదుపులోకి తీసుకోవడంతోపాటు ఆత్మరక్షణ చర్యల కోసం ఈ కోర్సు దోహద పడుతుంది. ఇజ్రాయిల్ దేశంలోని సైన్యానికి ఈ శిక్షణనిస్తారు. రాష్ట్రంలోని 12 జిల్లాల నుంచి 55 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. కరీంనగర్ శిక్షణ కేంద్రం నుంచి ఆర్ఎస్ఐ తోట మురళితోపాటు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రావణ్, సుధాకర్, ఆంజనేయులు, ఫయాజ్‌లు ఈ శిక్షణ పొందారు. శిక్షణ పొందిన బృందాన్ని కమిషనర్, సీపీటీసీ సీఎల్ఐ రంగయ్యగౌడ్, ఆర్ఐ బి గంగాధర్ ప్రత్యేకంగా అభినందించారు.

నగరంలో నేడు

జీవనయానం కావ్య పరిచయ సభ

కరీంనగర్ కల్చరల్: తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బొద్దుల లక్ష్మయ్య రచించిన జీవనయానం కావ్య పరిచయ సభను బుధవారం సాయంత్రం 6 గంటలకు గణాంక భవన్‌లో (ఫిలింభవన్ పక్కన) నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి గంప ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ అధ్యక్షుడు గజేందర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నంది శ్రీనివాస్ కావ్య సమీక్ష చేస్తారని తెరవే సలహాదారు బూర్ల వెంకటేశ్వర్లు అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

పాన్‌షాప్ అసోసియేషన్ సమావేశం

కరీంనగర్ కల్చరల్: జిల్లా పాన్‌షాప్ అసోసియేషన్ సమావేశాన్ని బుధవారం ఉదయం 10.30 గంటలకు ముకరంపురలోని వైష్ణవి గార్డెన్‌లో ఏర్పాటు చేసినట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్ నారాయణగౌడ్, పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పలు కీలక అంశాలపై సభ్యుల సమక్షంలో చర్చిస్తామని తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్: నగరంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏడీఈ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సబ్‌స్టేషన్ కిసాన్‌నగర్ ఫీడర్ పరిధిలోని కిసాన్‌నగర్, దుర్గమ్మగడ్డ, హుస్సేనిపుర, సుభాష్‌నగర్ ఫీడర్ పరిధిలోని శివాజీనగర్, సుభాష్‌నగర్, బుట్టిరాజారాంకాలనీ, ఆదర్శనగర్, అంబేద్కర్ నగర్, మంచిర్యాల చౌరస్తా ఫీడర్ పరిధిలోని నాకాచౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, అశోక్‌నగర్, సమత హాస్పిటల్, ప్రతిమ ఆసుపత్రి ఫీడర్ పరిధిలోని విద్యారణ్యపురి రోడ్ నెం. 1, 2, 3, 4, ప్రతిమ హాస్పిటల్ ఏరియా, సరస్వతీనగర్, తీగలగుట్టపల్లి, వివిధ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

బ్యాంకుల సమ్మెకు మద్దతు

టవర్‌సర్కిల్: బ్యాంకుల ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ 22న ఒకరోజు బ్యాంకు సమ్మెకు కరీంనగర్ జిల్లా ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టాలో ఉన్న బ్యాంకులను విలీనం చేయడం సరైంది కాదని, వెంటనే ఈ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

దీక్ష భగ్నాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళనలు





హుజూరాబాద్‌లో ధర్నా, రాస్తారోకో చేస్తున్న నాయకులు..ఇల్లందకుంటలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు..సైదాపూర్‌లో ధర్నా

హుజూరాబాద్ టౌన్: కరీంనగర్ జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ హుజూరాబాద్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టింది. మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కరీంనగర్-వరంగల్ రహదారిపై బృందావన్ దాబా వద్ద విద్యార్థులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకమైన నినాదాలు చేశారు. కార్యక్రమంలో నేరెళ్ల మహేందర్‌గౌడ్, కాజీపేట శ్రీనివాస్, నరేష్, చందమళ్ల బాబు, సమ్మయ్య, బాబా, అమ్జదుల్లాఖాన్, నవీన్, రాజేశ్ పాల్గొన్నారు.

● ఇల్లందకుంటలో...

ఇల్లందకుంట: దీక్ష భగ్నం చేసినందుకు నిరసనగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈవిషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్‌కుమార్ ఆందోళన విరమింపజేసి కాంగ్రెస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామక్రిష్ణ, విక్రమ్‌గౌడ్, రమేష్, లక్ష్మయ్య, మహేశ్, మధునయ్య ఉన్నారు.

● సైదాపూర్‌లో...

సైదాపూర్: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకలు రోడ్డు పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్ఐ నూతి శ్రీధర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పల్లేని రవీందర్‌రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి, సర్పంచ్ సుధాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి మునిగంటి సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మంగళవారం కేసీఆర్ దిష్టిబొ మ్మ దగ్ధం చేశారు. అంతకుముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జిల్లెల తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు సారంగపాణి, శ్రీపతి నరేష్, సుంకరి రమేష్, రవి, రమేష్, సంపత్‌తో పాటు 30మంది పాల్గొన్నారు.

● జమ్మికుంట రూరల్‌లో...

జమ్మికుంట రూరల్: ఎన్ఎస్‌యూఐ నాయకులు మోత్కులగూడెం చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అంతకు ముందు విద్యా సంస్థలను మూసివేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● వీణవంకలో...

వీణవంక: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలో విద్యాసంస్థలు, వాణిజ్య దుకాణాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, నాయకులు మాధవరావు, రాజీరెడ్డి, అబీ రాభేగం, మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అమృత ప్రభాకర్, పాల్గొన్నారు.




జమ్మికుంటలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.. వీణవంకలో ధర్నా

కాంట్రీబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయుల ధర్నా

హుజూరాబాద్ టౌన్: కాంట్రీబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెన్షన్ పొందట ఉద్యోగి హక్కు అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 1న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసినా రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదన్నారు. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరారు. ఆరోజు ఉపాధ్యాయులందరు నల్లబ్యాడ్జిలు ధరించి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే సామూహిక ధర్నాలో పాల్గొనాలని కోరారు. అనంతరం తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు ఎస్ చక్రదర్, జీ ఆంజనేయులు, ఈశ్వరయ్య, టీటీయూ నాయకులు సంపత్‌రెడ్డి, రాజయ్య, రాజేందర్, వీరన్ననాయక్, తిరుపతి పాల్గొన్నారు.

శాంతి ర్యాలీని విజయవంతం చేయండి

హుజూరాబాద్: ఈ నెల 13న జిల్లా కేంద్రంలో జమాత్-ఏ-ఉల్మా ఆధ్వర్యంలో జరిగే శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా మసీద్ ఈద్గా మేనేజ్‌మెంట్ కమిటీల అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శాంతి ర్యాలీలో కులాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, అబ్దుల్ ఫహీం, షేక్ నయీం, మీర్జాఇమ్రాన్‌బేగ్, ముజాహరోద్దీన్ అహ్మద్, రఫిక్‌అహ్మద్, బాషుమియా, యూసుఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

హుజూరాబాద్ టౌన్: రూ. వెయ్యి కోట్లతో చట్టబద్ధమైన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి శంతన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వైష్ణవి జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి చెందిన రెడ్డి కులస్థుల జీవన స్థితిగతులు, విద్యా వివరాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై స్టడీ చేస్తామన్నారు. 60ఏళ్లు నిండిన ప్రతి రైతు బిడ్డకు ప్రభుత్వం నెలకు రూ. 5వేల పింఛన్ ఇవ్వాలన్నారు. పలువుర్ని పలు పదవులల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేసిరెడ్డి లావణ్య, పోతిరెడ్డి రజిత, రమాదేవి, మంజుల, మహిపాల్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కోమాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బహుజనుల అభివృద్ధి బీఎస్పీతోనే సాధ్యం

హుజూరాబాద్: బహుజనుల అభివృద్ధి బీఎస్పీ పార్టీతోనే సాధ్యమని, అందుకు రానున్న 2019 ఎన్నికల్లో బీఎస్పీని గ్రామగ్రామాన పటిష్ట పరుస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి అశోక్ అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి, న్యాయవాది కొత్తూరి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాతంగి అశోక్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రాజేందర్, జిల్లా ఇన్‌చార్జి దొడ్డె సమ్మయ్య, జిల్లా కార్యదర్శి మల్లేష్, అనిత, మురళీ, రవీందర్, శనిగరపు పవన్, బాలయ్య, మొగిలి పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ధర్నా

సైదాపూర్: తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సురేఖకు వినతి పత్రం అందజేశారు.

గుడుంబా విక్రయదారులకు పునరావాసం చెక్కుల పంపిణీ

హుజూరాబాద్: హుజూరాబాద్‌కు చెందిన రొంటాల సుభద్ర, షడమాకి రాజనర్సులకు గుడుంబా విక్రయంను నిషేదించగా వారికి పునరావాసం కింద మంగళవారం నగరపంచాయతీ ఆధ్వర్యంలో చెక్కులు అందజేశారు. కలెక్టర్ వీరిద్దరికి రూ. 2లక్షల చొప్పున ఒక్కొక్కరికి మంజూరు చేసి సంబంధించిన చెక్కులను నగరపంచాయతీ ద్వారా పంపిణీ చేసేందుకు ఆదేశించారు. చెక్కులను నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, కమిషనర్ సమ్మయ్య, ప్రొబిషనరీ ఎక్సైజ్ ఎస్ఐ రవీందర్‌రెడ్డి అందించారు.

టీఆర్ఎస్ సన్నాహాక సమావేశం

వీణవంక: మండలంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు పోచంపాడు సమావేశానికి భారీగా కార్యకర్తలు హాజరు కావాలని మంగళవారం మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధికంగా కార్యకర్తలను తరలిరావాలి సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ మాడ సాధవారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొర్రె రాజమౌళి, నాయకులు మేకల ఎల్లారెడ్డి, నల్లగోని రమేష్, ఎనగంటి శ్రీనివాస్, తాండ్ర శంకర్, మారముల్ల కొంరయ్య పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

హుజూరాబాద్ రూరల్: మండలంలోని ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామంలో బూత్ నంబరు 61, 62 కమిటీలు ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు కంకణాల అమరేందర్‌రెడ్డి తెలిపారు. 61వ బూత్ అధ్యక్షుడిగా పుట్టపాక రమేష్, ప్రధాన కార్యదర్శిగా పుట్టపాక శ్రీకాంత్, 62వ బూత్ అధ్యక్షుడిగా పిల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా పిల్లి రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు బూత్ కమిటీల ద్వారా ప్రతి ఇంటికి తీసుకెళ్తామని అమరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శశిధర్, కొండాల్‌రెడ్డి, పడాల కొంరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం రోడ్లతో కోట్ల రూపాయల నష్టం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

జమ్మికుంట: కాంట్రాక్టర్ల అధిక లాభాపేక్షణ వల్ల కోట్లాది రూపాయల విలువ చేసే సీసీ, తారు రోడ్లు నాసిరకంగా మారాయని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సంఘమిత్ర మహిళా డిగ్రీ కళాశాలలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల, పట్టణ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ నాసిరకం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఈటల రాజేందర్ అనేక పర్యటనల్లో అధికారులను హెచ్చరించామన్నారు. మంత్రి ఇలాఖాలో ఎక్కడ ఒక్క రోడ్డు కూడా నాణ్యతతో లేదని, అయినా కాంట్రాక్టర్లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. టీఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తడం వల్లే మంత్రి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారానికి ఒక్క సారి కూడా మంచినీటి సరఫరా కావడం లేదన్నారు. 13వ ఆర్థిక సంఘం నిధులు ఉన్నా ఎలా ఉపయోగించుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. లబ్ధిదారుల ఎంపిక చేయకుండానే డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం ప్రజలను మభ్యపెట్టడం కాదా అన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల మధ్య చేపడుతున్న ఫోర్‌లేన్ నిర్మాణ పనులు నత్తనడకన, నాసిరకంగా సాగుతున్నాయని అన్ని రాజకీయ పార్టీలు రోడ్డు ఎక్కిన స్పందించకపోవడం బాధకరమన్నారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ ఆత్మగౌరవం అని, అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నేటి నుంచి దశల వారిగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమళ్ల గణపతి, కార్యదర్శి ఎరబెల్లి సంపత్‌రావు, ఆకుల రాజేందర్ పాల్గొన్నారు.

11న ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

టవర్‌సర్కిల్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష వైఖరికి నిరసనగా ఈ నెల 11న మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యాసంస్థ బంద్‌కు పిలుపునిస్తున్నామని సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేశ్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణ నిర్లక్షం చేస్తున్న పాలకుల వైఖరికి నిరసనగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించి సహకరించాలని కోరారు.

పొన్నం దీక్ష భగ్నంపై నిరసనలు


రాస్తారోకో చేస్తున్న సిటీ కాంగ్రెస్ నాయకులు


సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

గణేశ్‌నగర్: టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు భగ్నం చేయడం అప్రజాస్వామికమన్నారు. కర్ర రాజశేఖర్‌తోపాటు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల ప్రకాష్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒంటెల రత్నాకర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి రమ్యారావు, కార్పొరేటర్లు జక్కని ఉమాపతి, వాల రమణారావు, గందె మాధవి-మహేష్, అజిత్‌రావు, బుచ్చిరెడ్డి, అంజన్‌కుమార్, దేశ వేదం, సరిళ్ల ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్ప రవి, గుగ్గిళ్ల జయశ్రీ, పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగి శేఖర్, పడాల రాహుల్, పులి కృష్ణ, బోనాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

గణేశ్‌నగర్: పొన్నం దీక్ష భగ్నాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంటనే కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్స్ మాజీ కార్పొరేటర్స్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలు

విద్యా సంస్థల బంద్

టవర్‌సర్కిల్: పొన్నం ప్రభాకర్ చేసిన ఆమరణ దీక్షకు మద్దతుగా విద్యా సంస్థల బంద్ నిర్వహించినట్లు ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్ జిల్లాపై కక్ష్య సాధింపు చర్యలు చేస్తూ సిద్దిపేటకు వరాలు కురిపించడం ఏమిటని ప్రశ్నించారు. బంద్ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ బైక్ ర్యాలీ కమాన్ నుంచి బస్టాండ్, గీతాభవన్‌చౌరస్తా, కోర్టు, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్, టవర్, మార్కెట్ ప్రాంతాల్లో తిరిగి స్వచ్ఛందంగా విద్యా సంస్థల బంద్ సహకరించాయి. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కారవర్గ సభ్యులు కేసిరెడ్డి రోహిత్‌రెడ్డి, కనకం వంశీ, రాజ్‌కుమార్, అంబ్రిష్, మహేందర్‌రెడ్డి, కె సందీప్ రెడ్డి, కిరణ్, సాయికృష్ణ, రోహన్, అమర్, శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కరీంనగర్ లీగల్: పొన్నం అరెస్టుకు నిరసనగా మంగళవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. ఉదయం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, న్యాయవాది పొన్నం ప్రభాకర్ అరెస్టుపై అత్యవసర సమావేశాన్ని నిర్వహించి కోర్టు విధుల బహిష్కరణకు నిర్ణయించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రావు, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రావు, రమేశ్, శ్రీధర్‌రావు, న్యాయవాదులు ఒంటెల రత్నాకర్, ఆర్ దేవేందర్ రెడ్డి, ఉప్పుల అంజనీప్రసాద్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

'అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు'

టవర్‌సర్కిల్: ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న ఆమరణ దీక్షను పోలీసులు అర్ధరాత్రి భగ్నం చేసి అక్రమ అరెస్టులు చేయడంతో ఉద్యమాన్ని ఆపలేరని, అది అప్రజాస్వామిక చర్య అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిపెల్లి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక హామీని మరవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు

కరీంనగర్ అర్బన్: జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని డీలర్లు, అధికారులకు ఇ-పాస్ మిషన్ ద్వారా సరుకులు పంపిణీ చేయడంపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ రోజు గంగాధర, రామడుగు, చొప్పదండి, తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్, శంకరపట్నం మండల డీలర్లు, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రప్రకాశ్, టెక్నికల్ సిబ్బంది సరుకులను ఇ-పాస్ మిషన్ ద్వారా సరుకులను పంపిణీ చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ ఉషారాణి, డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీ వినోద్‌కుమార్‌పై విమర్శలను ఖండిస్తున్నాం'

కరీంనగర్ అర్బన్: అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కరీంనగర్ ఎంపీ బి వినోద్‌కుమార్ పై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి విమర్శలు చేయటాన్ని ఖండిస్తున్నామని టీఆర్ఎస్ కార్పొరేటర్ వై సునీల్‌రావు పేర్కొన్నారు. మంగళవారం అర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన మట్లాడుతూ ఎంపీది ప్రచారం కోసం పాకులాడే వ్యక్తిత్వం కాదని అన్నారు. అభివృద్ధిని ఓర్వలేకనే ఆయనపై అసత్యపు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు కర్రెలింగయ్య, పిట్టల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు సాదనవేని శ్రీనివాస్, గూడూరు మురళి, మెండి చంద్రశేఖర్, నేతికుంట యాదయ్య, నాయకులు మైఖేల్ శ్రీనివాస్, దండబోయిన రాములున్నారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీల్‌రావు

'అసహనంతోనే కాంగ్రెస్ నాయకులపై విమర్శలు'


మాట్లాడుతున్న కార్పొరేటర్ గందె మాధవి

కరీంనగర్ అర్బన్: టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలలో వ్యతిరేకత ఏర్పడిందని, దీంతో అసహనానికి గురై కాంగ్రెస్ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, ప్రస్తుత కార్పొరేటర్ గందె మాధవి విమర్శించారు. మంగళవారం అర్అండ్‌బి అతిథిగృహంలో ఆమె మట్లాడుతూ జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు చెరో ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నారని విమర్శించటం సరైందికాదన్నారు. సిఎల్‌పి ఉప నేత టి జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి, డి శ్రీధర్‌బాబులపై టిఆర్ఎస్ చేసిన అనుచిత వాఖ్యలు వారి అవివివేకానికి నిదర్శనమన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు అజిత్‌రావు, మాజీ కార్పొరేటర్లు వాల రమణారావు, గందె మహేష్, అంజన్‌కుమార్, సరిళ్ల ప్రసాద్‌లున్నారు.

హర్యానా రాష్ట్ర రజతోత్సవాలకు యువ ప్రతినిధులకు ఆహ్వానం


ఆహ్వానం అందుకుంటున్న యువజన ప్రతినిధులు

గణేశ్‌నగర్: అక్టోబర్ 21 నుంచి 29 వరకు హర్యానా రాష్ట్ర రజోత్సవాలను పురస్కరించుకొని హర్యానా జాతీయ యువజన అవార్డీల సంఘం, హర్యానా ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ యువజన సాంస్కృతిక సమ్మేళనానికి రాష్ట్ర యువజన అవార్డీలకు మంగళవారం ఆహ్వానం అందింది. ఈ మేరకు హర్యానా రాష్ట్ర ప్రభుత్వ యువజన ప్రతినిధి డాక్టర్ భరత్ నాథన్ యువజన, క్రీడాశాఖ మంత్రి టి పద్మారావుగౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. 100 మంది యువ ప్రతినిధులతో పాటు కళాకారుల బృందాన్ని ఆయన ఆహ్వానించారు. కార్యక్రమం లో ప్రఖ్యాత ఇంద్రజాల ప్రదర్శకుడు, గిన్నీస్ వరల్డ్ రికార్డు హోల్డర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత సామల వేణు, రేండ్ల కళింగ శేఖర్, ఏ కిరణ్ కుమార్, అలువాల విష్ణు, భగవాన్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌పై అవగాహన పెంచుకోవాలి


స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న యువజన సంఘాల నాయకులు

గణేశ్‌నగర్: స్వచ్ఛభారత్ కార్యక్రమంపై జిల్లాలోని యువజన సంఘాలు అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని నెహ్రూ యువకేంద్రం సహాయకులు బి రవీందర్ అన్నారు. మంగళవారం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పక్షోత్సవాలో భాగంగా మంగళవారం తీగలగుట్టపల్లిలోని రైల్వేస్టేషన్ పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డీ కొండ రవి యాదవ్, రాష్ట్ర యువజన అవార్డీ సత్తినేని శ్రీనివాస్, జిల్లా యువజన అవార్డీ కొమ్ము శ్రీనివాస్, యువజన సంఘాల ప్రతినిధులు లక్ష్మణ్, శివ, ప్రవీణ్, వేణు, రవి పాల్గొన్నారు.

సంఘాలు-నియామకం

టవర్‌సర్కిల్: భారతీయ జనతా పార్టీ జిల్లా ఎన్నికల కమిషన్‌ను సమన్వయపరిచే విభాగం కన్వీనర్‌గా కత్తురోజు ప్రభాకర్ ఎన్నికైనారు. మంగళవారం ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కిత్త శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

గీత కార్మిక సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్‌గా విజయభాస్కర్



సుభాష్‌నగర్: కౌండిన్య సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్‌గా పంజాల విజయభాస్కర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గణగాని సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

బానోతు ప్రమీలకు కేయూ డాక్టరేట్



గణేశ్‌నగర్: జిల్లా కేంద్రానికి చెందిన బానోతు ప్రమీలకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ దామోదర్ ఆధ్వర్యంలో 'ఇండియన్ సెన్సిబిలిటీ ఇన్‌ది పోయెట్రీ ఆఫ్ నిస్సిమ్ ఏజికిల్' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి. WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	88863 61515
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

'పొన్నం' అరెస్టు అప్రజాస్వామికం





మానకొండూర్‌లో ధర్నా, రాస్తారోకో చేస్తున్న, గన్నేరువరంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న, అల్గునూర్‌లో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

● కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకరయ్య

మానకొండూర్: కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ దీక్ష చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల శంకరయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు అరగంట పాటు రాస్తారోకో చేయడంతో రోడ్డుపై రెండు కిలో మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం తెలుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి మూడు సంంత్సరాలు దాటినా అమలు చేయలేదన్నారు. కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించకుండా పోలీసులతో అరెస్టు చేయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే వరకు పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ కోండ్ర శంకర్, యువజన మండల అధ్యక్షుడు పిట్టల మధు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు యండీ తాజోద్దీన్, సర్పంచ్ నందగిరి రవీంద్రాచారి, ఎంపీటీసీ గోశెట్టి సత్యం, కాంగ్రెస్ నాయకులు గసిగంటి సంపత్, మాచర్ల తిరుపతి, రామిడి తిరుపతి, వంగల మల్లేశం, సురేష్, కుమార్, అనిల్‌లు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకలు శంకరపట్నం హైవేపై మంగళవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పెద్దఎత్తున ఆందోళనకారులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై ఎల్ శ్రీను, హెడ్ కానిస్టేబుల్ జయశంకర్ అక్కడికి చేరి ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లింగంపెల్లి మల్లారెడ్డి, పైడిపెల్లి రాజ్‌కుమార్, రావి సతీష్, కోరేం రాజీరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తుమ్మేటి రాజీరెడ్డి, జి బస్వయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్ మాట్లాడుతూ కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వంగర మల్లేశం, బీసీసెల్ మండల అధ్యక్షుడు కోనేటి రాములు, కంది తిరుపతిరెడ్డి, ఓరుగంటి భారతిదేవి, లక్ష్మి, కానవేని తిరుపతి, కానవేని మల్లయ్య, బండ మీది లింగయ్య, సమ్మయ్య, బాబుమియా, బాబు, పర్శరాములు, కొంరయ్య, సత్తయ్య, బాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



శంకరపట్నంలో ఆందోళనకారులను లాక్కెళ్తున్న పోలీసులు

తిమ్మాపూర్: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని అల్గునూర్ కూడలి వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింగరావు మాట్లాడుతూ కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటే చేయాలని పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించడాన్ని ఖండించారు. ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడి అక్కడికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో నుస్తులాపూర్ సర్పంచ్ శ్రీనివాసరావు, దేవేందర్‌రెడ్డి, రవి, అనోహర్, మేడి అంజయ్య, చిలుకూరి రవి, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, అరవింద్, మాచర్ల అంజి, నారాయణ, లక్ష్మారెడ్డి, సురేస్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: కరీంనగర్‌లో మెడికల్ కాలేజ్ మంజూరు చేయాలని దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ యువజన నాయకుడు గూడూరి సురేష్ విమర్శించారు. మంగళవారం మండలకేంద్రం, గుండ్లపల్లిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కళాశాలలు బంద్ చేయించారు. గన్నేరువరం బస్టాండ్ ప్రాంతంలో సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జీల రాజు యాదవ్, గ్రామ అధ్యక్షుడు కూన సంతోష్, బుర్ర శ్రీను, గూడాల సురేష్, న్యాత అజయ్, వెంకటేశ్, హరీష్, నదీం, మెరుగు రాం, సతీష్, రమేశ్, ప్రశాంత్, అనిల్, దేశరాజు, అనిల్, అన్వేష్, ఉల్లి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

కరీంపేటలో ఏసీపీ విచారణ

శంకరపట్నం: మండలంలోని కరీంపేటలో మంగళవారం హుజూరాబాద్ ఏసీపీ రవీందర్‌రెడ్డి ప్రత్యేక విచారణ జరిపారు. ఇటీవల గ్రామంలో ఓ వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మృతిపై పలు అనుమానాలు ఉండడంతో ఆయన విచారణ చేపట్టి వివరాలు సేకరించారు. వివాహిత మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ వెంట స్థానిక ఎస్సై ఎల్ శ్రీను ఉన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

శంకరపట్నం: ప్రభుత్వం రైతులకు ఉచితంగా విత్తనాలను సరఫరా చేసి అదుకోవాలని టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు గోపు వీరమల్లు డిమాండ్ చేశారు. శంకరపట్నంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సీజనులో వర్షాలు లేకపోవడంతో మండలంలో వరిసాగు తగ్గుముఖం పట్టిందన్నారు. పోసిన నార్లు ముదిరిపోవడంతో సాగు చేయక రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ఎకరాకు రూ.10వేల పరిహారం అందిచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ఫర్టిలైజర్ షాపులపై అధికారుల డేగ కన్ను

శంకరపట్నం: మండలంలోని పలు గ్రామాల ఫర్టిలైజర్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎరువులను విక్రయించినట్లు అధికారులకు సమాచారం అందడంతో అధికారులు నిఘా వేశారు. కొందరు ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు అమాయక రైతులను ఆసరాగా చేసుకొని ఎరువులను అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో అధికారులు నిఘా వేసి రైతులకు సక్రమంగా ఎరువులను విక్రమించేలా రంగం సిద్ధం చేశారు.

అధికారులకు ఫిర్యాదు

శంకరపట్నం: మండలంలోని కరీంపేటకు చెందిన మహిళలు మంగళవారం ఎంపీడీవో నరేష్ ఆనంద్, తహసీల్దార్ రాజేశ్వరి, ఈవోపీఆర్‌డీ చండీ రాణిలకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఇళ్ల మధ్యలో ఓ ప్రైవేట్ కంపెనీ సెల్ టవర్ నిర్మిస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రాజకీయ పలుకుబడితో టవర్‌ను నిర్మిస్తున్నారని అధికారులకు వివరించారు. టవర్ నిర్మిస్తే ప్రమాదాలు జరిగే అవకాశముందని తెలిపారు. నిర్మాణ పనులను నిలిపివేసి సెల్ టవరును రద్దు చేయాలని అధికారులను కోరారు.



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

యూనివర్సిల్ రాక్స్ సందర్శన

తిమ్మాపూర్: పరిశ్రమలు స్థాపించడం ఎలా అనే అంశంపై 21 రోజుల శిక్షణలో భాగంగా మండలంలోని జ్యోతిష్మతి కళాశాల విద్యార్థులు కరీంనగర్ జిల్లా బావుపేటలోని యూనివర్సిల్ రాక్స్ స్టోన్ కటింగ్ ఇండస్ట్రీని మంగళవారం సందర్శించారు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 60 మంది విద్యార్థులు స్టోన్ కటింగ్ ఇండస్ట్రీని సందర్శించారు. విద్యార్థులు పరిశ్రమను సందర్శించి ఇండస్ట్రి మేనేజర్ శశాంక్‌ను అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నిమ్స్ మీ గెజిటెడ్ ఆపీసర్ సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విశ్వప్రకాశ్‌బాబు, సీనియర్ అధ్యాపకులు కె ప్రసన్నలత, సాయికిరణ్ పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

తిమ్మాపూర్: నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద గురువారం ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎడ్ల జోగి పిలుపునిచ్చారు. స్థానిక వెన్నెల వెంచర్‌లో టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచంపాడ్‌లో సీఎం కేసీఆర్ నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మెంగని రమేశ్, బొల్లం సుధాకర్, కనకయ్య, చిందం కిష్టయ్య, నాయకులు సంపత్, సురేందర్‌రావు, ఉపసర్పంచ్ ప్రణిత్, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగు నిర్మూలనపై అవగాహన

తిమ్మాపూర్: స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్ ఆధర్యంలో నులి పురుగు నిర్మూలనపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు గురువారం నులిపురుగు మాత్రలు వేస్తామని తెలిపారు. ఆ రోజు తప్పిన పిల్లలకు మళ్లీ 23న వేస్తామన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలు మీజిల్స్ రూబెల్లా టీకా వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సుధాకర్‌చారి, వైస్‌ప్రిన్సిపాల్ ఆదిత్య, మెడికల్ సూపర్‌వైజర్ జీవన్, సంపత్‌రావు, ఏఎన్ఎం సునీత పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవీందర్

ప్రాజెక్ట్‌ల ద్వారా 97వేల ఎకరాలకు నీరందిస్తాం

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలోని 97వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మండలంలోని ముంజంపల్లిని మంగళవారం ఆయన సందర్శించారు. ఇంటింటా తిరిగి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. గ్రామంలోని చెక్‌డ్యాం, ఎల్లమ్మ, మల్లన్న గుడిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. మానకొండూర్, జగ్గయ్యపల్లి గ్రామాలకు సాగు నీరందించేందుకు కాలువల నిర్మాణానికి రూ. 6కోట్లను మంజూరు చేయించినట్టు వెల్లడించారు. గ్రామంలోని చెక్‌డ్యాంకు సర్వే చేయించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎల్లమ్మగుడి నిర్మాణానికి రూ. 12 లక్షలను మంజూరు చేయిస్తానన్నారు. నియోజకవర్గంలో తోటపల్లి, వరదకాలువ, మిడ్‌మానేరు, ఎస్సారెస్పీ, అంతగిరి ప్రాజుక్టులను పూర్తి చేసి పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగు నీరందిస్తామని తెలిపారు. అంతకుముందు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాతంగి లింగయ్య, ఏయంసీ మల్లగల్ల నగేష్, వైస్‌ఎంపీపీ దేవ సతీషరెడ్డి, ఉపసర్పంచ్ కొత్తకొండ లక్ష్మణ్, పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుడు తాల్లపల్లి శేఖర్‌గౌడ్, కాసం బ్రహ్మారెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లెశం, తహసీల్దార్ కేవీ మహేందర్, ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు దుర్గం నర్సయ్యగౌడ్, బత్తిని నర్సయ్యగౌడ్, అనిల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సందర్శనలో సమస్యలు తెలసుకుంటున్న ఎమ్మెల్యే

పొన్నం దీక్ష భగ్నానికి నిరసనగా

విద్యా సంస్థల బంద్ విజయవంతం

ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాహుల్

గణేశ్‌నగర్: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు అర్ధరాత్రి భగ్నం చేయడాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాహుల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాహుల్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే చుట్టు పక్క ఉన్న అన్ని జిల్లాల ప్రజలకు ఉపయోగ పడే మెడికల్ కళాశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి మూడు సంవత్సరాల క్రితం హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. మెడికల్ కళాశాల మంజూరు చేయాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు అర్ధరాత్రి కుట్ర పూరితంగా వ్యవహరించి దీక్ష భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ కోణాలలో కాకుండా మానవతా దృక్పదంతో చూసి వెంటనే మెడికల్ కళాశాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఎస్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవగాహన లేకుండా పొన్నంపై విమర్శలు చస్తే ఊరుకోమని హెచ్చరించారు. పొన్నం దీక్ష భగ్నంకు నిరసనగా చేపట్టి ఇద్యా సంస్థల బంద్‌కు సహకరించిన విద్యా సంస్థల యజమన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర సెక్రటరీ గుర్రం వాసు, శ్రావణ్ రెడ్డి, అనిల్, అశోక్, జిల్లా కార్యదర్శి అరవింద్, అర్జున్, సాయి, మిట్టు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

● ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు.. సీపీ హెచ్చరిక

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిని ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీసు కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి హెచ్చరించారు. అవసరం అయితే పీడీ యాక్టు పెడతామని తీవ్రంగా హెచ్చరించారు.

రాష్ట్రంలో తొలి బినామీ దస్తావేజు రద్దు

ఎఎస్ఐ మోహన్‌రెడ్డి బినామిని అభినందించిన లోక్‌సత్తా, బాధితుల సంఘం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్ : అక్రమ ఫైనాన్స్ వ్యవహారంలో 60 మంది బినామీల పేర వందల కోట్ల ఆస్తుల్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్న, ఎఎస్ఐ మోహన్‌రెడ్డి బినామి ఒకరు, బాధితుల్లో ఒకరికి దస్తావేజు రద్దు చేసిన సంఘటన కరీంనగర్‌లో జరిగింది. బినామి వ్యవహారాల నిషేద చట్టం 1986 ప్రకారం అక్రమ ఆస్తులు తమ పేర ఉంటే 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఆస్తి విలువలో 25 శాతం జరిమాన చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని మోహన్‌రెడ్డి కేసుల్ని విచారిస్తున్న ఎసీబీ, డీఎస్పీ సుదర్శన్‌గౌడ్, బినామిగా వ్యవహరించిన పుల్గం మల్లేశం దృష్టికి తేగా ఆయన వెంటనే బాధితుడు గోనె రాజిరెడ్డి పేర రద్దు బదిలీ దస్తావేజు చేశాడు.

● రద్దు చేసిన బినామీకి సన్మానం...

తన పేర ఉన్న ఆస్తిని, అసలుదారుకు బదిలీ చేసిన పుల్గం మల్లేశంను లోక్‌సత్తా ఉద్యమ సంస్థ మోహన్‌రెడ్డి బాధితుల సంఘం మంగళవారం ఫిలింభవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సన్మానించారు. సమావేశానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. దేశ వ్యాప్తంగా 200 పైగా బినామి దస్తావేజులు రద్దయినా తెలంగాణలో ఇది మొదటిదని, మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి బాధితుల ఆస్తుల్ని బదిలీ చేయాలని, బాధితులు చెల్లించే మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని కోరారు. మోహన్‌రెడ్డి బాధితుల సంఘం అధ్యక్షుడు ముస్కు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మోహన్‌రెడ్డిపై పీడీ చట్టం ప్రయోగించాలని, సీఐడీ విచారణ వేగిర పర్చాలని కోరారు. మోహన్‌రెడ్డి కేసులో ఏసీబీ నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని ఆయన అన్నారు. దస్తావేజు రద్దు చేసిన పుల్గం మల్లేశం మాట్లాడుతూ తన పేర ఉన్న ఇతర దస్తావేజులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో లోక్‌సత్తా జిల్లా బాధ్యులు ప్రకాశ్‌హోల్లా, చంద్రప్రభాకర్, నారాయణ, గంగాధర్, మనోహర్, బాధితుల సంఘం సభ్యులు సాయన్న, అంజిరెడ్డి, రాజిరెడ్డి, బోగ లక్ష్మి, సరోజన, నర్సయ్య, విద్యాసాగర్‌రెడ్డి, రాధాబాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లోక్‌సత్తా ఉద్యమ సంస్థ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్

రైతులు సంఘటితంగా ఉండాలి

టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

సుభాష్‌నగర్ : రైతులు సంఘాలుగా ఏర్పడి సంఘటితంగా సమస్యల పరిష్కరించుకోవాలని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో తెలంగాణ రైతుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం-వ్యవసాయరంగంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల కుగాను 13 మండలాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అందులో 82 శాతం రైతులు తొమ్మిది మండలాలకు చెందిన వారేనన్నారు. ఈ మండలాల్లో రైతులు ఎందుకు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారనేదానిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. జిల్లాలో మొత్తం 103 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి ఇంత వరకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించలేదన్నారు. మిగతా జిల్లాల్లో పదిశాతం ఎక్స్‌గ్రేషియా అందించినప్పటికీ ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు 194 జీవో ప్రకారం ఒక రెవెన్యూ అధికారి, పోలీసు అధికారి, వ్యవసాయ అధికారితోకూడిన బృందం ఆయా గ్రామాల్లో పర్యటించి రైతు ఆత్మహత్యలపై విచారణ చేసి సహాయం అందించిన దాఖలాలు లేవన్నారు. రైతులు సంఘాలు ఏర్పడాలని ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడుతున్నారని అన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడాలని అయితే అది ప్రభుత్వ సంఘాలుగా ఉండకూడదన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడి సంఘటితంగా నిలవాలన్నారు. ఈ సదస్సులో రైతు సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కంటె రవి, టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు గురిజాల రవీందర్, టీజేఏసీ రీజనల్ కో-ఆర్డినేటర్ ముక్కెర రాజు, చైర్మన్ బొజ్జ కనకరాజు, ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కన్వీనర్ ముదిగంటి వెంకట్ రెడ్డి, నవీన్, ఐలయ్య, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం

కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోదండరాం అన్నారు. మంగళవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనేది న్యాయమైన డిమాండ్ అన్నారు. 2009లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరిగినప్పుడు సింగరేణి నుంచి బోలెడంత ఆదాయం వస్తున్నందున కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండాలని ఆనాడే మాట్లాడినట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ఎన్ని ఉన్నా అవి నిలదొక్కుకోలేవని ప్రభుత్వ వైద్యశాల ఉన్నట్లయితే అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉంటారని తెలిపారు. ఏ రకంగా చూసినా మెడికల్ కళాశాల కీలకమన్నారు. కళాశాల ఏర్పాటు చేయాలనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఎన్నో సార్లు తీసుకెళ్లినప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి కూడా వినతి పత్రాలు అందజేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఉత్తర్వులు జారీ చేస్తే బాగుండేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని జేఏసీ పక్షాన విజ్ఞప్తిచేశారు. పొన్నంకు సంఘీభావం మద్దతు తెలుపుతున్నామన్నారు. ఆయన వెంట రైతు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రవి, టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు గురిజాల రవీందర్, టీజేఏసీ రీజనల్ చైర్మన్ జక్కొజు వెంకటేశ్వర్లు, చైర్మన్ ముక్కెర రాజు, బొజ్జ కనక రాజు, కో కన్వీనర్లు మేడి అంజయ్య, మార్వాడి సుదర్శన్, వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

ఆగ్రో రైతు సేవ కేంద్రంపై విజిలెన్స్ అధికారుల దాడులు

● రూ. 44,265 విలువ గల గడువు తీరిన విత్తనాలు స్వాధీనం

సైదాపూర్: మండలకేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, బొమ్మకల్ గ్రామంలోని పర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. షాపుల్లో నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తున్నారనే సమాచారంతో దాడులు చేసీ షాపుల్లో సోదాలు చేశారు. రికార్డులను పరిశీలించి వివరాలు శేకరించారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో అధికారుల సోదాలో నకిలీ విత్తనాల గుట్టు రట్టయింది. రూ. 44265 విలువ చేసే గడువు చెల్లిన కూరగాయల విత్తనాలు బయట పడడంతో విజిలెన్స్ అధికారులు వాటిని స్వాధీన పరుచుకున్నారు. రికార్డులు సక్రమంగా లేకపోవడంతో షాపుకు సంబంధించిన రికార్డులను సీజ్ చేశారు. తగు చర్యల కోసం జిల్లా స్థాయి అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో రిజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకట్‌రెడ్డి, సీఐ సుధాకర్‌రావు, ఎంఏవో శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.



ఆగ్రో రైతు సేవ కేంద్రంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

దీక్షభగ్నం ప్రజాస్వామ్యహక్కులను కాలరాయడమే

● కేటీఆర్ కనుసైగలతోనే పోలీసుల అరాచకాలు ● ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

కరీంనగర్ అర్బన్ : కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కోసం పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయటం ప్రజాసామ్య హక్కులను కాలరాయటమేనని ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ విమర్శించారు. ఆయన సోమవారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పొన్నం ప్రభాకర్‌ను పరామర్శించారు. అనంతరం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ చేసిన దీక్షకు అన్నివర్గాల నుంచి వస్తున్న మద్దతును చూసి ఓర్వలేకనే ప్రభుత్వం వందలాది పోలీసుల చేత దీక్షను భగ్నంచేయించి పొన్నంను ఆసుపత్రికి తరలించిందన్నారు. పొన్నం దీక్ష స్ఫూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామగ్రామాన పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఎవరు కూడా ప్రశ్నించకూడదనే రీతిలో నియంతృత్వగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మూడేళ్లు సీఎం కేసీఆర్ ఊకదంపుడు మాటలు, మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. సాగు, తాగునీటి సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నిర్మాణాత్మక పాత్ర పోషించిన అప్పటి స్పీకర్ మీరాకుమర్ పట్ల అమర్యాదగా మాట్లాడటం కేసీఆర్ సంస్కృతిని వెల్లడిస్తుందన్నారు. సిరిసిల్ల పోలీసులు మంత్రి కేటీఆర్ కనుసన్నల్లో పనిచేస్తూ దళితులపై అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. నేరెళ్ల, జిల్లెళ్ల వెళ్లే దమ్ములేకనే కేటీఆర్ వేములవాడ ఆసుపత్రిలో నేరెళ్ల బాధితులను పారామర్శించారని అన్నారు. తను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ ప్రజలను పోలీసులు చిత్రహింసలకు గురిచేసిన ఘటన జరిగిన నెల 6 రోజులకు మంత్రి పరామర్శించటం ప్రజల పట్ల ఉన్న శ్రద్ధను కనబరుస్తుందని అన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో మూడేళ్లలో 42 మంది ఇసుకలారీల కిందపడి మృతి చెందారని అన్నారు. ఇసుకతో వెయ్యికోట్లు ఆదాయం వచ్చిందని చెబుతున్న టిఆర్ఎస్ నాయకులకు మనుషుల ప్రాణాలకంటె ఆదాయమే ప్రధానంగా కనపడుతుందని విమర్శించారు. మంత్రి బావమరిది ఇసుక దందాలో వందలకోట్లు ఆర్జించారని అన్నారు. 2019 ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను కుర్చీ నుంచి దింపేందుకు దళితులం ముందుంటామని అన్నారు. నేరెళ్ల ఘటన పునకావృతం కాకుండా తీసుకునే చర్యలు, డీఐజీ విచారణపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మెల్యే సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్, కరీంనగర్ సిటి కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర రాజశేఖర్, మాజీ కార్పొరేటర్లు దేశ వేదం, పడిశెట్టి భూమయ్య, అర్బన్‌బ్యాంక్ డైరెక్టర్ బాశెట్టి కిషన్ తదితరులున్నారు.



పొన్నంను పరామర్శిస్తున్న సంపత్‌కుమార్

మెడికల్ షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ దాడులు

గడువు ముగిసిన, డాక్టర్ శాంపిల్ ఔషధాల పట్టివేత

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని మెడికల్ షాప్‌లపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌తో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీ మొత్తంలో ఫిజిషియన్ శాంపిళ్లు, కాలం చెల్లిన ఔషధాలను పట్టుకున్నారు. కరీంనగర్‌లోని పలు అక్రమ దందాలపై వరుస దాడులు చేస్తూ అక్రమార్కుల భరతం పడుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం సరికొత్త రీతిలో ఈసారి మెడికల్ షాప్‌లపై దృష్టి సారించి దాడులు చేయడంతో అక్రమార్కుల్లో వణుకు బయలుదేరింది. కరీంనగర్‌లోని మంకమ్మతోట, గాంధీ రోడ్‌లోని మెడికల్ షాపలపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మంకమ్మతోటలోని గాయత్రి ఫార్మసి, గాంధీ రోడ్‌లోని సాయితేజ మెడికల్, జనరల్ స్టోర్స్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయగా పలు అక్రమాలు వెలుగుచూశాయి. గాయత్రి ఫార్మసిలో నిబంధనలకు విరుద్ధంగా సేల్స్ బిల్ లేకపోవడం, ఫార్మసిస్ట్ లేకుండా మెడిసిన్ ఇవ్వడం, ప్రిస్కిప్షన్ లేకుండా మెడిసిన్స్ ఇవ్వడంతో పాటు అనుమానం ఉన్న పలు మెడిసిన్స్ సీజ్ చేసి ల్యాబ్‌కి పంపనున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ నుంచి నివేదిక అందిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డ్రగ్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. అలాగే షాప్ నిర్వాకుడైన పొద్దుటూరి రాజేందర్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గాంధీరోడ్‌లో ఉన్న సాయితేజ మెడికల్స్, జనరల్ స్టోర్స్ తనిఖీ చేయగా భారీ మొత్తంలో ఫిజిషియన్ శాంపిల్స్, కాలం చెల్లిన మందులను అధిక ధరలకు అమ్ముతుండడం వెలుగు చూసింది. మెడికల్ షాప్ నిర్వహాకులైన పాలడుగుల శ్రీనివాస్, పుల్లూరి శ్రీధర్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎన్ని రోజుల నుంచి ఈ అక్రమ దందా జరుగుతందనే కోణంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ చేస్తున్నారు. పట్టుబడిన ఔషధాలపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్ శాంపిళ్లు సేకరించి పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రాజు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడుతున్న 17 మంది అరెస్టు

ఆరు పందెం కోళ్లు, 17 మోటార్ బైక్‌లు, రూ.50,500 నగదు స్వాధీనం


నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : వెల్గటూర్ మండలం స్తంభంపెల్లిలో కోడి పందేలు ఆడుతూ పట్టుబడిన 17 మంది నిందితులను జిల్లా ఎస్పీ అనంత శర్మ మంగళవారం అరెస్టు చూపించారు. జగిత్యాలలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి శివారు ప్రాంతంలో పెద్ద ఎత్తున కోడి పందేలు ఆడుతున్నారు. దాదాపు 100 మందికి పైగా జనం ఆ పందేలను చూసేందుకు వెళ్లారు. అయితే ఎస్పీ అనంతశర్మకు సోమవారం సాయంత్రం కోడి పందేలు ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ఆయన ధర్మపురి సీఐ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన వెల్గటూర్ ఎస్సై వెంకటేశ్వర్లును అప్రమత్తం చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు పోలీసులతో కలిసి కోడి పందేలు ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. దీంతో 17 మంది పట్టుబడగా, మరో 8 మంది పారిపోయారు. ఇందులో ఓ ఎంపీటీసీ కూడా ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వారి వద్ద నుంచి 16 సెల్‌ఫోన్‌లు, 17 మోటార్ సైకిళ్లతో పాటు రూ.50,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆరు పందెపు కోళ్లు పట్టుబడగా, మరికొన్ని పందెపు కోళ్లతో నిందితులు పారిపోయారు. రెండు కత్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలను హైకోర్టు నిషేధించిందని, సహజంగా సంక్రాంతి, దసరా పండుగ సందర్భంగా ఆడుతుంటారని, స్తంభంపెల్లికి ఆ చరిత్ర కూడా ఉందని ఎస్పీ అనంత శర్మ వెల్లడించారు. జంతువులను హింసించడం నేరమని, సెక్షన్ 9 1 బి కింద కేసు పెట్టడంతో పాటు గేమింగ్ యాక్ట్ కింద కూడా కేసు నమోదు చేశామని తెలిపారు. పారిపోయిన నిందితులను కూడా పట్టుకుంటామన్నారు.

ఈ సందర్భంగా కోడి పందేలు ఆడుతున్నవారిని పట్టుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

పెద్దపల్లిటౌన్: మండలంలోని రంగంపల్లి ఆర్టీఏ కార్యాలయం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరిగిన సమయం సరిగ్గా తెలియరానప్పటికీ మొదటి వాహనం ఢీకొట్టగానే మహిళ మృతి చెంది రోడ్డుపై పడి ఉంది. రాత్రి వాహనాల రాక పోకలు ఎక్కువగా ఉండడంతో మరి కొన్ని వాహనాలు మహిళపై నుంచి పోవడంతో మృతదేహం నుజ్జునుజ్జయ్యింది. తెల్లవారు జామున అటువైపుగా వస్తున్న వ్యక్తి పెద్దపల్లి ఎస్ఐ జగదీష్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవశేషాలను పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మహిళకు సంబంధిన వారు ఎవరు రాలేదు. వయస్సు కూడా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. నడుముకు చిల్లర నాణేలు కట్టుకుని ఉన్నట్లు, రెండు జాకెట్లు వేసుకున్నట్లు గుర్తించిన పోలీసులు మతిస్థిమితం కోల్పోయిన మహిళగా ప్రకటించారు. బుధవారం ఉదయం వరకు శవాన్ని ఇక్కడే ఉంచి మహిళ తాలుకు వ్యక్తులు ఎవరు రాకపోతే నగరపంచాయతీకి అప్పగించి ఖననం చేయిస్తామని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

మృతిపై పలు అనుమానాలు


ఆత్మహత్యకు పాల్పడ్డ అఖిల

ధర్మపురి: ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేట గ్రామపంచాయితీ పరిధిలో గల దుబ్బలగూడెంలో మ్యాకల అఖిల (16) అనే పదవ తరగతి విద్యార్థిని మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండల కేంద్రంలో గల కేజీబీవీలో చదువుతున్న అఖిల ఇటీవల జాండీస్‌తో బాధపడుతుండగా ఆగస్టు 1న తల్లి లక్ష్మి ఆసుపత్రిలో వైద్యం చేయించడం కోసం ఇంటికి తీసుకొచ్చింది. తల్లిదండ్రులు మంగళవారం గ్రామంలో కూలీ పనులకు వెళ్లారు. సాయంత్రం తల్లి లక్ష్మి ఇంటికి వచ్చి చూసే సరికి అఖిల ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెంది ఉంది. అఖిల మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామక్రిష్ణ గ్రామానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అఖిల మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లో కాల్స్ డాటా సేకరిస్తున్నారు. రాత్రి వరకు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

అటవీ ప్రాంతంలో చిరుతపులి కళేబరం

● పరిశీలించిన మెట్‌పల్లి సబ్ కలెక్టర్, ఫారెస్టు అధికారులు ● అనారోగ్యమే కారణమంటున్న అధికారులు


చిరుతపులి కళేబరాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులో గల అటవీ ప్రాంతంలోని చిన్నయ్య, పెద్దయ్య లొద్ది సమీపంలో మంగళవారం ఓ చిరుత పులి కళేబరం లభించింది. సంఘటన సమాచారం తెలుసుకున్న మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారుఖ్ అలీ, జిల్లా ఫారెస్టు అధికారి రమేశ్ హుటాహుటిన రాజేశ్వర్‌రావుపేటకు వచ్చి చిరుతపులి కళేబరాన్ని పరిశీలించారు. అనారోగ్యం కారణం వల్లే చిరుత పులి మరణించి ఉంటుందన్న అనుమానాలను అధికారులు వ్యక్తం చేశారు. మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులోని అటవీ ప్రాంతంలో గల చిన్నయ్య, పెద్దయ్య లొద్ది ప్రాంతంలో హరితహారం పనులను పర్యవేక్షించడానికి గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతి, ఈజీఎస్ ఫీల్డు అసిస్టెంట్ శ్రీనివాస్‌లు వెళ్లారు. ఆ సమయంలో చిన్నయ్య, పెద్దయ్య లొద్ది వద్ద అనుమానస్పదస్థితిలో సుమారు మూడు సంవత్సరాల వయస్సు గల ఓ చిరుత పులి కళేబరం పడిఉండడాన్ని గమనించారు. వెంటనే విషయాన్ని అధికారులకు అందించారు. ఫారెస్టు బీటు అధికారి సురేశ్ చేరుకొని పరిస్థితిని పరిశీలించి సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు చేరవేశారు. వెంటనే మెట్‌పల్లి సబ్ కలెక్టర్, జిల్లా ఫారెస్టు అధికారి, పశువైద్యాధికారి మనీషా వచ్చి కళేబరాన్ని పరిశీలించారు. పంచనామా నిర్వహించి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కళేబరాన్ని హైద్రాబాద్‌లోని ప్రత్యేక ల్యాబ్‌కు తరలించి వివరాలు సేకరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు వేసిన ఉచ్చులో చిక్కుకొని చిరుత మృతి చెంది ఉంటుందన్న అనుమానాలు సైతం చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో రాజేశ్వర్ రావుపేట శివారులో చిరుత కళేబరం లభించిడం స్థానికంగా కలకలం రేపింది. ప్రతినిత్యం ఈ పరిసర ప్రాంతంలో పలువురు వ్యవసాయ కూలీలు, రైతులు, పశువుల కాపరులు సంచరిస్తుంటారు. తొలిసారిగా చిరుత సంచారం వ్యవహారం వెలుగులోకి రావడం మండలంలో చర్చనీయాంశమైంది.

దాడి కేసులో ముగ్గురికి జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: చిన్న తగదాలో ఒక వ్యక్తిని కర్రలతో కొట్టి గాయపర్చడంతో అతను చనిపోయిన నేరంలో నిందితులైన మంచినీల్ల సూర్యబాబు (35), మంచినీల్ల కుమారస్వామి (26), మంచినీల్ల లింగయ్య (55)లకు ఆరు నెలల జైలు శిక్ష ఒకొక్కరికి 25 వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎవి పార్ధసారధి మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వెల్గటూర్ మండలం అంబారిపేటకు చెందిన బొర్లకుంట నర్సయ్య, కనకయ్యలు అన్నదమ్ములు.

వీరి ఇంటి వెనకాల భూమిని అదే గ్రామానికి చెందిన మంచినీల్ల లింగయ్య అతనికు మారులు సూర్యబాబు, కుమారస్వామిలుకొన్నారు. దానిలో పండ్ల చెట్లు పెట్టారు. ఆ చెట్లు పెద్దగై ఆ చెట్టు కొమ్మలు నర్సయ్య ఇంటిపైకి వచ్చాయి. దాంతో నర్సయ్య చెట్లకొమ్మలు కొట్టి వేయాలని పలుమార్లు లింగయ్య కుటుంబసభ్యులకు తెలిపినా ఫలితం లేకపోయింది. 2014 సెప్టెంబర్ 10న చెట్లకొమ్మలు నరకాలని తీవ్రంగా హెచ్చరించిన నర్సయ్య, కనకయ్యలపై లింగయ్య అతని కొడుకులు సూర్యబాబు, కుమారస్వామి కర్రలతో దాడి చేసి గాయపర్చారు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించగా నర్సయ్య చికిత్స పొందుతూ చనిపోయాడు.

ఈ సంఘటనపై మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదుపై వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేయగా పెద్దపల్లి సీఐ ప్రశాంత్‌రెడ్డి దర్యాప్తు జరిపారు.

గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

కోరుట్ల: గల్ఫ్ మోసాలకు పాల్పడుతూ అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిందితుల అరెస్టు చూపుతూ సీఐ రాజశేఖర్ రాజు, కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్ నిందితుల వివరాలను వెల్లడించారు. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాదర్ అను వ్యక్తి కొన్ని రోజులుగా పలువురిని గల్ఫ్ దేశాలకు పంపిస్తూ డబ్బులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన ఓ మహిళను గల్ఫ్ దేశానికి పంపించగా అక్కడ మోసం జరిగినట్లు గ్రహించిన మహిళ స్వదేశానికి తిరగి వచ్చింది. తిరిగి గంగాధర్‌కు పరిచయమైన దొబ్బల బాబు అను వ్యక్తి సహాయంతో మరోమారు గల్ఫ్ దేశానికి వెళ్లింది. అక్కడ మరోమారు మోసానికి గురైనట్లు గ్రహించిన సదరు మహిళ కోరుట్ల పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కోరుట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో మోసానికి పాల్పడుతున్న కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాధర్, దిబ్బల బాబులపై కేసు నమోదు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఇద్దరి నిందితుల అరెస్టును చూయించారు. కేసు పరిశోధనలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్‌లను కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎత్తిపోతల ద్వారా ఎస్సారెస్పీకి పునరుజ్జీవం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కొద్ది సంవత్సరాలుగా వట్టిపోతున్నది. గలగలా పారే గోదావరి ఈ ప్రాజెక్టు కాలువల ద్వారా తమ పంటపొలాలకు చేరి సిరులు పండిస్తాయని భావించిన రైతులు ఆయకట్టుకు నీరందక అప్పులపాలవుతున్నారు. ప్రాజెక్టును ప్రారంభించి యాభై ఏళ్లు పూర్తయినా ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందడం లేదు. నిర్దేశిత ఆయకట్టుకు నీరందకుండానే ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీల నుంచి 90 టీఎంసీలకు, చివరకు 80 టీఎంసీలకు పడిపోయింది.



● వరద కాలువే కీలకం..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండిన సందర్భాల్లో వరద నీటిని వృథాగా పోనివ్వకుండా మధ్య, దిగువ మానేరులకు తరలించడానికి ఉద్దేశించి తవ్విన వరదకాలువ ద్వారా దశాబ్దంలో మూడుసార్లు మినహా నీరు వదిలింది లేదు. వట్టిపోతున్న శ్రీరాంసాగర్‌కు వరద కాలువే ఇప్పుడు జలకళను సంతరింపజేసి పునర్జీవాన్ని ఇవ్వనున్నది. శ్రీరాంసాగర్‌కు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు దిగువన ఉన్న గోదావరి జలాలను వినియోగించుకొని తెలంగాణ జిల్లాలన్నింటిని సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నుంచి రూపుదిద్దుకున్న ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ ఇప్పుడు మరో కొత్త ఆలోచనకు పురుడు పోసి శ్రీరాంసాగర్‌కు జలకళను తీసుకువస్తున్నది. వృథాగా ఉన్న వరద కాలువను ఉపయోగించుకొని ఎస్సారెస్పీకి దిగువ నీటిని మళ్లించి దానికి పునర్జీవం చేయడం ద్వారా 9 లక్షల 73 వేల ఎకరాలకు సాగునీరందివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది.

● కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని అన్నారం, సుందిల్ల, ఎల్లంపల్లి బ్యారేజీల ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో తీసుకొని వచ్చి వరద కాలువలో వేసి మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాంలతోపాటు మల్లన్నసాగర్, తదితర రిజర్వాయర్లను నింపాలని తొలుత భావించారు. ఆ తర్వాత ఇదే వరద కాలువ ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా నీరును తీసుకవెళ్లవచ్చుకదా అనే ఆలోచనకు వచ్చారు. నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు పలు విడతలుగా ఎస్సారెస్పీ, కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి, ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎల్లంపల్లి ద్వారా వరదకాలువలోకి రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఎత్తిపోయనున్న నీటి నుంచి ఒక టీఎంసీని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించాలని తలపెట్టారు.

● ఎల్లంపల్లి నుంచి వచ్చే నీరు ఎస్సారెస్పీ వరద కాలువలో 102వ కిలో మీటర్ వద్ద కలుపుతారు. దీని నుంచి మిడ్ మానేరుకు గ్రావిటీ ద్వారా నీరు వెళ్తుంది. ఈ పాయింట్ వద్దే ఇదివరకే క్రాస్ రెగ్యులేటర్ ఉంది.

● దీనిపైన 99వ కిలోమీటర్ వద్ద పంపుహౌస్‌ను నిర్మించి 250 క్యూమెక్స్(8828.6 క్యూసెక్కులు) నీటిని 10 మీటర్ల మేర లిఫ్టు చేస్తారు. ఆ తర్వాత మరో రెండు దశల్లో ఎత్తిపోతలు చేపట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 102వ కిలో మీటర్ నుంచి 33 మీటర్ల ఎత్తున నీటిని లిఫ్టు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలు చేపట్టడానికి 1061 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేశారు. ఇందుకోసం 156 మెగావాట్ల విద్యుత్ కూడా అవసరమవుతుంది.

● మూడు పంపుహౌస్‌లలో 6.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది పంపుల చొప్పున అమర్చి పైకి నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 68వ కిలోమీటర్ వద్ద, 34వ కిలోమీటర్ వద్ద, 0.10 కిలోమీటర్ వద్ద మూడు పంపుహౌస్‌లను నిర్మించి రోజుకు ఒక టీఎంసీ నీటిచొప్పున 60 రోజుల్లో 60 టీఎంసీల నీరును శ్రీరాంసాగర్ లో ఎత్తిపోస్తారు.

● పది నెలల కాలంలో పూర్తి చేసి 2018 వర్షాకాలంలో ఎస్సారెస్పీకి జలకళ తీసుకువచ్చి ఆయకట్టు మొత్తానికి నీరందించాలని ప్రభుత్వం భావిస్తున్నది. 1,061 కోట్లతో నిర్మించనున్న పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

● రేపు శంకుస్థాపన

ఈ పునర్జీవ ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా పోచంపాడ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రాజెక్టు పునర్జీవ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి కూడా ఈ సభకు రైతులను తరలించేందుకు ఆయా జిల్లాల మంత్రులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.

● ఉమ్మడి జిల్లాకు వరం...

ఎస్సారెస్పీ పునర్జీవ ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అత్యధిక లబ్ధి చేకూరనున్నది. కాకతీయ కాలువ కింద 9 లక్షల పైచిలుకు ఎకరాల ఆయకట్టు ఉండగా 5 లక్షల 73 వేల ఎకరాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రైతులవే. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టు మరో 3.25 లక్షల ఎకరాలు ఉంటుంది. కాకతీయ కాలువ ఆధునీకరణ, కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ నింపడం ద్వారా రెండు పంటలకు నీరందుతుందనే ధీమా జిల్లా రైతుల్లో వ్యక్తమవుతున్నది.

● కాకతీయ కాలువ ఆధునికీకరణకు రూ. వెయ్యి కోట్లు

మరోవైపు ధ్వంసమైపోయిన శ్రీరాంసాగర్ కాలువలను ఆధునీకరించడానికి ప్రధానంగా ప్రాజెక్టు దిగువ నుంచి ప్రారంభమయ్యే కాకతీయ కాలువ ఆధునికీకరణకు వెయ్యి కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ కాలువ కింద కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆయకట్టు ఉన్నందువల్ల ఆ ఆయకట్టు మొత్తానికి చివరి వరకు నీరందే అవకాశం కలుగుతుంది. శ్రీరాంసాగర్‌కు ఎగువన బాబ్లీతోపాటు మరో 50కిపైగా ఆనకట్టలు నిర్మించడంతో ప్రతిఏటా 30 నుంచి 40, 50 టీఎంసీలకు మించి నీరు వచ్చి చేరడం లేదు. దీంతో ప్రతిఏటా ఎస్సారెస్పీ నిర్దేశిత ఆయకట్టులో సగం కూడా సాగులోకి రావడం లేదు. శ్రీరాంసాగర్ పునర్జీవ ప్రాజెక్టుతో 60 రోజుల్లో 60 టీఎంసీల నీరు రివర్స్ పంపింగ్ చేయడం ద్వారా ప్రాజెక్టు ఎప్పుడూ నిండుగా ఉంటుంది. దీంతో నిర్దేశిత ఆయకట్టు మొత్తానికి నీరందే అవకాశం కలుగుతుంది.

నేరెళ్ల బాధితులకు
అండగా ఉంటాం: మంత్రి కేటీఆర్



బాధితుడితో మాట్లాడుతున్న కేటీఆర్

వేములవాడ: నేరెళ్ల బాధితులకు అండగా ఉంటామని, ఈ సంఘటన జరగడం దురదృష్టకరం, బాధాకరమని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన అనంత రం సంగీత నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరెళ్ల లాంటి సంఘటన జరగాలని ఎవరూ కోరుకోరని, ఇలాంటి ఘటనలను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. క్షణికావేశంలో జరిగిన ఘటనలో లారీలను తగులబెట్టారని, ఇదే క్ర మం లో పోలీసులు కేసులు పెట్టారని అన్నారు. యాభై ఏళ్ల కాలంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చిందో తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో అంతకుమించిన ఆదాయం వచ్చిందని, అలాంటప్పుడు ఇసుక మాఫియా అని ఎలా అంటారని ప్రశ్నించారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో నీటిని నిల్వ చేయడానికి వీలుగా ఇసుకను ఖాళీ చేయిస్తున్నామని, నీళ్లు నిల్వ ఉంచితే ఇసుక తీయడం సాధ్యం కాదని అన్నారు. ఇసుక వాహనాల రద్దీ పెరిగిందని, ప్రమాదాలు జరుగుతున్న మాట వాస్తవమని అన్నారు. క్షణికావేశంలో లారీలను తగలబెట్టిన క్ర మంలో పోలీసులు కేసులు పెట్టారని, వారిలో దళితులు, ఎస్టీలు, బీసీలు, ఉన్నారని, ఇందులో దళిత కోణం, ఇసుక కోణం అంతకంటే లేదని అన్నారు. బాధితులతో మాట్లాడినపుడు వారెవ్వరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కానీ, దళితులకు సంబంధించిన సమస్యగా మాట్లాడలేదని, పోలీసులు తమను హింసించారని, ఆ అధికారం వారికి ఎవరు ఇచ్చారని అడిగారన్నారు. ఈ ఘటనపై డీఐజీతో విచారణ జరుగుతుందని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారికి చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉంటామన్నారు. అన్ని పార్టీల నాయకులు వచ్చి విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని, వారు దుమ్మెత్తిపోసినా వారి తిట్లు ఎప్పుడూ దీవెనలగానే భావిస్తామన్నారు. నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం తరుపున మెరుగైన వైద్యం అందించడానికి అభ్యంతరం లేదని, హైదరాబాద్ తీసుకవెళ్లి వైద్య సేవలు అందించడానికి, అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేవిధంగా వారి న్యాయవాదులతో మాట్లాడుతామని మంత్రి కేటీఆర్ అన్నారు. జరగని తప్పును తప్పుగా చిత్రీకరించవద్దని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించి మళ్లీ మాకే ఓటు వేయాలని కోరే కుసంస్కారం తనకులేదన్నారు. సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ పాల్గొన్నారు.

'పొన్నం' దీక్ష భగ్నం...



దీక్ష భగ్నం చేసేందుకు వచ్చిన పోలీసులతో నాయకులు వాగ్వావాదం, పొన్నం ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న కోదండరాం

ఆంధ్రజ్యోతి, ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం వేకువ జామున పోలీసులు భగ్నం చేశారు. ఆనంతరం ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఆసుపత్రిలో చేర్పించినా తన దీక్షను కొనసాగిస్తానని ఎట్టి పరిస్థితుల్లోనూ దీక్షను విరమించేది లేదని పొన్నం చికిత్స తీసుకోవడానికి నిరాకరించాడు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ ఆందోళనను ఇతర రూపాల్లో మరింత ఉధృతంగా చేసేందుకు జిల్లా కాంగ్రెస్ బాధ్యత తీసుకుంటుందని ఆరోగ్యం కాపాడుకొని మెడికల్ కాలేజి సాధించే వరకు పోరాటం కొనసాగించడానికి చికిత్స చేయించుకోవాలని సూచించారు. దీంతో పొన్నం ప్రభాకర్ చికిత్సకు అంగీకరించడంతో ఉదయం 10 గంటలకు ఆయనకు సెలైన్ ఎక్కించడం ప్రారంభించారు. మంగళవారం తెల్లవారు జామున పొన్నం ప్రభాకర్‌కు నిమ్స్ వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది. ఆయన షుగర్ లెవల్ పడిపోవడంతో ఆరోగ్యం దిగజారిపోతున్నదని కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో పోలీసులు ఉదయం 3.30నిమిషాలకు దీక్ష శిబిరానికి చేరుకుని చుట్టు ముట్టారు. ఈ సమయంలో కార్యకర్తలకు పోలీసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఆనంతరం దీక్ష శిబిరం వెనకనుంచి ఒక్కసారిగా పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు చుట్టు ముట్టి అప్పటికే సిద్ధం చేసిన ఇంటర్ సెప్టర్ వాహనం ద్వారా 4.40కు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొదట వైద్యానికి నిరాకరించిన పొన్నం ప్రభాకర్ అనంతరం వైద్యులు పార్టీ నేతల సూచనల మేరకు వైద్య చికిత్సలకు అంగీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందిస్తున్నారు. పొన్నం ప్రభాకర్‌ను టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలివచ్చినా అతన్ని చూసేందుకు ఎవరిని అనుమతించలేదు.

● జిల్లావ్యాప్తంగా ఆందోళనలు...

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించి దీక్షను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్ద కూడా కాంగ్రెస్ ధర్నా నిర్వహించి అనంతరం రాస్తారోకో చేసింది. రామడుగులో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లోనే వారు నిరసన ప్రదర్శన చేశారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. గంగాధర మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తరగతులను బహిష్కరింపజేసి ఆ తర్వాత ధర్నా నిర్వహించారు. చొప్పదండిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది. హుజూరాబాద్‌లో ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా, రాస్తారోకో చేయగా, శంకరపట్నం, కొత్తపల్లి, జమ్మికుంటలో కాంగ్రెస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. హుజూరాబాద్‌లో సీఎందిష్టిబొమ్మను దహనం చేశారు. వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రామడుగులో మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలిపారు.

రోజు రోజుకు ప్రేక్షక ఆధరణతో ముందుకు పోతున్న చిత్రం



శ్రీమయూరి – ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00
సప్న 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30AM

రామకృష్ణ - వరంగల్, కిన్నెరసాని - ఖమ్మం, రంగ ఎ/సి - వనపర్తి, బాబా ఎ/సి - నారాయణ్‌పేట్, రాజారమేష్ - ఆర్మూర్, శ్రీకృష్ణ ఎ/సి - సత్తుపల్లి, శ్రీగణేష్ - షాద్‌నగర్, చంద్రహాస్ 70 ఎంఎం ఎ/సి గంగావతి

Releases - 9296509333 / 9989522999



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS - 4.45PM
PVR - 10. 20PM
PVR - 1.00PM
PVR - 4.10PM
PVR - 4.20,10.45PM
INOX - 1.00,6.55
- 4.25PM
- 10.30PM
Cinépolis - 4.25PM
Cinépolis - 10.30PM
Cinépolis - 7.25PM
Cine Planet - 1.40,10.40
- 11.00,7.50
- 11.15,6.15
ASIAN - 1.45,4.40,10.35
- 11.15,2.30,6.15,9.15
ASIAN - 1.50,7.20
ASIAN - 1.40,10.15
ASIAN RADHIKA - 1.45PM
MULTIPLEX - 4.45,10.45
ASIAN - 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - 10.30, 1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC కృష్ణ కళామందిర్ - జనగాం
SVC శ్రీతిరుమల - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు
కృష్ణ ఎ/సి - నందిపేట్
పరమేశ్వర - బిచ్చుకుంద

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ

అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
సుజన ఎ/సి - చిట్యాల

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్
వెంకటరమణ - ఖాగజ్‌నగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
కొడాలిసంగమేశ్వర - సింధనూర్



INDRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ప్రసాద్స్ - ఎన్‌టిఆర్ గార్డెన్స్ 10.00,11.00,5.00,7.45,10.30 బిగ్ స్క్రీన్: 1.30PM
PVR 10.05,11.05,11.40,12.45,1.45, 2.20,3.50,4.50,6.55,7.55,10.00,11.00
PVR 10.15,12.55,4.00,7.35,11.00,11.10
PVR 10.10,11.05,1.15,1.45,4.20, 4.50,7.25,7.55,10.30,10.00,11.00
PVR 10.00,10.35,11.05,11.25,1.15,1.45,2.25, 3.35,4.50,5.30,6.40,7.15,7.55,9.45,10.20,11.00
INOX 10.05,10.15,10.40,12.40, 1.15,3.40,4.20,6.40,7.25,9.40,10.00,10.30
INOX 9.45,10.35,12.45,1.30, 3.45,4.30,6.45,7.30,9.45,10.30
10.00,10.30,1.00,1.50,4.10,7.20,7.50,10.40
10.00,10.45,1.00,4.10,7.20,7.45,10.40
Cinépolis 9.40,10.20,11.30,12.10, 1.30,3.20,4.107.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis 9.20,10.20,11.00,12.30,1.30, 2.10,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,1.50,4.45,7.45,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
11.00,1.10,2.00,4.10,5.00,8.00,10.40,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.45,4.45,7.30,7.40,10.40
11.30,2.45,6.15,9.45
ASIAN 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.40
ASIAN RADHIKA కాప్రా - 10.30,1.40,7.40,10.40
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.00
Cinetown 11.15,2.15,6.00,9.15
MULTIPLEX 11.00,1.50,7.30,10.30
ASIAN ఎ/సి - చింతల్ 2.30,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
మెట్రో - బహుదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి కాంప్లెక్స్ - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినిమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ౨ - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకళ్యాణి
అమర్ ఎ/సి - గంగావతి
ఎస్ఎన్‌టి - రాయచూర్
శాంతి ఎ/సి కామారెడ్డి

NH STUDIOZ All India release
INDRA FILMS release



లక్ష్మీకళ సినీప్రైడ్- మూసాపేట | GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
రామకృష్ణ ఎ/సి - వరంగల్ | రంగ 70 ఎంఎం - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట్
మహేశ్వరి - మహబూబ్‌నగర్ | బాబా ఎ/సి - నారాయణపేట | SSV గణేష్ - షాద్‌నగర్

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901



నే డే చూ డం డి

సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
Cinetown **సినీటౌన్** మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00

PRASADS - 2.15,7.45
PVR - 4.10,10.30
PVR - 10.15,7.55
PVR - 11.00,7.25
PVR - 12.40,7.15
INOX - 1.30,7.40
INOX - 1.00, 7.10
- 10.45,10.50
ఎ/సి - 4.50
Cinépolis - 11.00,6.30
Cinépolis 11.10,7.35
Cinépolis - 2.10,10.30
TIVOLI - 11.00,1.40
Cine Planet - 10.45,7.40
- 11.00,7.50
- 11.15,6.15
ASIAN - 10.50,7.40
ASIAN - ఎ/సి - 4.40
ASIAN - 10.50,4.30
ASIAN RADHIKA - 10.50,4.40
ASIAN ఎ/సి - 11.15
MULTIPLEX - 2.10.,7.45
ASIAN - 11.15,6.15
ASIAN - హన్మకొండ
GEETHA ASIAN - నిజామాబాద్
SVC - కరీంనగర్
ఎస్2 - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
శ్రీనివాస 70 మహబూబాబాద్



శ్రీమయూరి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.15,9.15PM
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి అబిడ్స్ 2.30PM

కృష్ణ ఎ/సి - సత్తుపల్లి | సాయికృష్ణ - పరిగి
ssvగణేష్ - షాద్‌నగర్ | వేణుగోపాల్ - పాల్వంచ
నటరాజ్ - హుజూరాబాద్ | అలంకార్ - సూర్యాపేట

త్వరలో: వెంకటేశ్వర - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి



2వ వారం

సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00



నేడే చూడండి

కుమార్ 70 ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

పదాలు కన్నోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.



సందడే సందడి


ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR INORBIT MALL ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR RK COMPLEX ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR CENTRAL MALL సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR FROUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX GVK జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX M.P. Mall ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - MALKAJGIRI CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN CINEMAS శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC CINEMAS ప్రతీమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
SVC CINEMAS సంగీత 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు
సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,11.45,2.30,5.15,8.00,10.00,10.45
PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR బంజారాహిల్స్ - 12.45,7.35,11.00
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

Cinemas అమీర్‌పేట్ 10.40,1.30,4.30,7.30
Cinemas శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis 1.30,7.15,10.45
Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI 11.00,1.50,4.40,7.40,10.40
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
